


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 27-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 165 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సామాన్యుడికి సైతం

# సాంకేతిక ఫలాలందాలి

- చేతిలో సెల్‌ఫోన్.. ప్రపంచంతో అనసంధానం
- పారదర్శకత, విశ్వసనీయతతో పనిచేస్తా
- టెక్నాలజీతో రాష్ట్ర, దేశ పరిస్థితి మెరుగు
- హార్డ్‌వేర్ పరిశ్రమల ప్రోత్సాహానికై పెట్టుబడులకు ఆహ్వానం
- సామాన్యునికి సైతం సాంకేతిక అందాలి
- సిఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం: కమ్యూనికేషన్ రంగంలో డిరిగ్యులైజేషన్ కోసం తాను చేసిన కృషి వల్ల ఈ రంగంలో నేడు విప్లవాత్మకమైన మార్పు సాధ్యమైందని, నేడు వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు ఉన్నారేమో కానీ సెల్ ఫోన్ లేని వారు లేరు. 24వ సిఐఐ భాగస్వామ్య సదస్సు, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ కేంద్ర బిందువుగా ఆంధ్రప్రదేశ్‌ను మలచేందుకు చేపట్టిన చర్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ దేశ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులలో ఆంధ్రప్రదేశ్ వాటాను 20 శాతం నుండి 80 శాతానికి పెంచే లక్ష్యంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, పెట్టుబడులకు ప్రోత్సాహక వాతావరణం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర పరిపాలనలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో పాటు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ను కూడా విస్తృతంగా వినియోగిస్తున్నామన్నారు. తద్వారా డెలివరీ వ్యవస్థ మెరుగుపడడమే కాక, వనరులు, నిధులు గణనీయంగా ఆదా అవుతాయన్నారు. దేశంలోనే హార్డ్‌వేర్ ఉత్పాదన పెంచేందుకు జరుగుతున్న కృషిలో ఏపీ ముందుందన్నారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగంలో హార్డ్‌వేర్ పరిశ్రమలో తగు ప్రోత్సాహానికి కృషి చేస్తున్నామన్నారు. పరిశ్రమల పెట్టుబడులకు అనుమతులు సులభతరం చేసినందువలన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని సూచించారు. సమావేశానికి హాజరైన పారిశ్రామికవేత్తలతో అవగాహన ఒప్పంద పత్రాలను అధికారులు,

తరువాయి 2లో







## ఆత్మవిశ్వాసంతో సమాజాభివృద్ధి

- ప్రతీ వ్యక్తి దాతృత్వ గుణం కలిగి ఉండాలి
- నైతిక విలువలతో కూడిన క్రమశిక్షణ ప్రధానం
- సాంకేతికత సాయంతో పారదర్శక పాలన సాధ్యం
- ప్లీనరీ విత్ సోషల్ ఐకాన్‌లో రవిశంకర్ గురూజీ



విశాఖపట్నం: యువతలో ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సమాజంపై నమ్మకం ఉంటే ఆ సమాజ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ అభిప్రాయపడ్డారు. స్వయంగా ఎదగటంతో పాటు సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలన్న దాతృత్వ గుణం ఉండాలని స్పష్టం చేశారు. కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధిని రెట్టింపు చేయాలని అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యక్తి నైతిక విలువలతో కూడిన క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక భావన, ధ్యానం, వ్యవస్థలపై విశ్వాసం వంటి అంశాలతో ఇవి ముడిపడి ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తరువాయి 2లో

## గోస్తని నదిపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ

దత్తత గ్రామమైన పాండ్రంగిని సందర్శించిన సురేశ్ ప్రభు



విశాఖపట్నం: స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు స్వగ్రామమైన విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలో కేంద్రమంత్రి సురేష్ ప్రభు సోమవారం సతీసమేతంగా సందర్శించారు. రాష్ట్ర మంత్రులు కామినేని శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ సభ్యులు

తరువాయి 2లో

## తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల

తొలిసారి ఆన్‌లైన్‌లో ఎంసెట్ పరీక్ష

హైదరాబాద్: ఇంజినీరింగ్, వైద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ పరీక్ష షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి సోమవారం ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు పరీక్షకు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా

## ప్రపంచంతో పోటీపడటమే లక్ష్యం

ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం .. నూతన విమానాశ్రయాలు, పోర్టులు నిర్మిస్తున్నాం .. మంత్రి లోకేష్



విశాఖపట్నం: స్టార్టప్ కంపెనీలా ఏపీ అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు.

విశాఖపట్నం సీఐఐ సదస్సులో స్టార్టప్స్ మీద జరుగనున్న సెషన్‌లో లోకేష్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ తలసరి ఆదాయం తక్కువని కేవలం మూడున్నరేళ్లలో సమస్యలను అధిగమించి అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామని వివరించారు. ప్రపంచంతోనూ పోటీపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. లక్ష్యాలు సాధించాలంటే 15శాతం వృద్ధి సాధించాలని అన్నారు.

క్లస్టర్ మోడల్‌లో మాత్రమే ఎలక్ట్రానిక్ తయారీరంగం అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేష్ పేర్కొన్నారు. చెన్నై-బెంగళూరు కారిడార్‌ను వినియోగించుకుంటూ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం అభివృద్ధి చేస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీలు రూపొందించామని, అమరావతిలో చిప్ డిజైన్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిజైన్, తయారీ, సరఫరాలో లీడర్‌గా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నూతన విమానాశ్రయాలు, పోర్టులు నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా లోకేష్ వెల్లడించారు.



# ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ



నర్సీపట్నం: సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కోరాడ సూర్యారావు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యలను గ్రీవెన్స్‌లో విన్నవించుకుంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. భూసమస్యలు, ఆస్తి తగాదాలు, పింఛన్లు తదితర సమస్యలను ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏఒ ప్రకాశరావు ఉన్నారు.

# గృహనిర్మాణ శంకుస్థాపన

నాతవరం: సోమవారం నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణలు ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. నాతవరం ఎస్సీ కాలనీలో బడ్డు లోవతల్లి, బిసి కాలనీలో సుర్ల రమణహ్మాల గృహనిర్మాణాలకు సంబంధించిన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, స్థానిక ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, ఇటంశెట్టి సీతారాం, గంగరాజు పాల్గొన్నారు.

# నిలిచిన తాగునీటి సరఫరాతో ఇక్కట్లు

యలమంచిలి రూరల్: పట్టణంలో కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో పట్టణ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమీపాన ఉన్న వ్యవసాయ బావుల నుంచి మహిళలు తాగునీరు తీసుకువస్తున్నారు. తరచూ తాగునీరు సమస్య తలెత్తడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ మరమ్మత్తుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిసింది. తరచూ ఇదే సమస్య ఏర్పడుతుంది. అయితే అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తాగునీటి పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఇండియన్ బ్యాంక్ నూతన శాఖ ఆవరణ ప్రారంభం

విశాఖపట్నం: ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం జోన్-4 జిల్లాలు మరియు 54 శాఖలు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాలలో విస్తృతమైన సేవలందించుటకు కలిగియున్నది. సోమవారం మాధవధారశాఖ, కళింగనగర్, తూర్పు పార్కు దగ్గర, బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్ ఎదురుగా, వుడా కాలనీ వద్ద అతి విశాలమైన, సౌకర్యవంతమైన ప్రదేశానికి మార్చబడినది. ఇండియన్ బ్యాంక్, డిజిఎం జోనల్ మేనేజర్ కె.ఎస్.సుధాకరరావు సమక్షంలో ప్రొఫెసర్ ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులను ఉద్దేశించి ఇండియన్ బ్యాంక్ అత్యుత్తమ సేవలను వినియోగించుకోవలసినదిగా కోరారు.

# మళ్లీ మొదలైన మండల పరిషత్ భవన నిర్మాణం



రావికమతం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నూతన భవన సముదాయ నిర్మాణం పనులు మళ్లీ మొదలయ్యాయి. పదేళ్లగా అసంపూర్తిగా ఉండిపోయిన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయించేందుకు ప్రభుత్వం గతేడాది ఆగస్టులో రూ.85లక్షలు నిధులు మంజూరు చేసింది. టెండర్ ద్వారా నర్సీపట్నంకు చెందిన కాంట్రాక్టంకి నిర్మాణ పనులు అప్పగించారు. అక్టోబరులో పనులు మొదలుపెట్టి దిగువ భాగంలో సగం వరకు ఇటుకలతో గోతలు కట్టి తదుపరి వదిలేశారు. అప్పటి వరకు చేసిన పనులకు రూ.10లక్షల వరకు బిల్లులు గుత్తేదారుడికి చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకు చెల్లించకపోవడంతో గుత్తేదారుడు పనులు చేయకుండా ఆపేశారు. దీంతో మండల పరిషత్ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. భవన నిర్మాణం ఆగిపోయిన విషయం ఎంపిపి దంగేటి రామకృష్ణ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కాంట్రాక్టర్‌కి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కాంట్రాక్టర్ మళ్లీ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టారు. గడచిన వారం రోజులుగా పనులు చేయిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇంత వరకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించారని, ఇకపై భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయే పరిస్థితి లేదని, పూర్తయ్యే వరకు కొనసాగుతాయని ఎంపిపి వివరించారు.

# ఇండియన్ బ్యాంక్ నూతన శాఖ ఆవరణ ప్రారంభం



ఇండియన్ బ్యాంకు, మాధవధార శాఖ నూతన ప్రాంగణం ప్రారంభిస్తున్న ఎ.యు.రిజిస్ట్రార్ శ్రీ వి. ఉమామహేశ్వరరావు గారు మరియు జోనల్ మేనేజర్ శ్రీ కె.ఎస్.సుధాకరరావు గారు

విశాఖపట్నం: ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం జోన్-4 జిల్లాలు మరియు 54 శాఖలు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాలలో విస్తృతమైన సేవలందించుటకు కలిగియున్నది. సోమవారం మాధవధారశాఖ, కళింగనగర్, తూర్పు పార్కు దగ్గర, బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్ ఎదురుగా, వుడా కాలనీ వద్ద అతి విశాలమైన, సౌకర్యవంతమైన ప్రదేశానికి మార్చబడినది. ఇండియన్ బ్యాంక్, డిజిఎం జోనల్ మేనేజర్ కె.ఎస్.సుధాకరరావు సమక్షంలో ప్రొఫెసర్ ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులను ఉద్దేశించి ఇండియన్ బ్యాంక్ అత్యుత్తమ సేవలను వినియోగించుకోవలసినదిగా కోరారు.

# మొదటి పేజీ తరువాయి

## ఆత్మవిశ్వాసంతో సమాజాభివృద్ధి

వ్యాఖ్యానించారు. విశాఖలో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో మూడో రోజు ప్లీనరీ విత్ సోషల్ ఐకాన్ పేరిట నిర్వహించిన సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

వ్యక్తితో పాటు సమాజంపై ఒత్తిడి తగ్గినప్పుడే సదరు సమాజం వృద్ధిపథంలో దూసుకు పోతుందని రవిశంకర్ గురూజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. పెరిగిన సాంకేతికత కారణంగా సెల్ ఫోన్లు వ్యక్తిగత జీవితాన్ని ఛిద్రం చేస్తున్నాయని .. యాంత్రిక జీవనానికి సమాజం అలవాటు పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఒత్తిళ్లను తగ్గించేందుకు ఒంటరితనం కోసమే ఓ ప్రత్యేక శాఖను బ్రిటన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించినా యువత దానికి అలవాటు పడకూడదన్నారు. రాష్ట్ర విభజనపై తానూ ఆవేదన చెందినా హైదరాబాద్‌ను విడిచి పెట్టారు కాబట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త రాజధానిని నిర్మించగలుగుతున్నారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి వైపు దూసుకెళుతోందని రవిశంకర్ వ్యాఖ్యానించారు.

ఆధ్యాత్మికత, సంతోషం కలయిక సమాజంలో వృద్ధిని తెస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సదస్సులో సంధాన కర్త ప్రశ్నలకు జవాబిచ్చిన సీఎం వ్యక్తిగత జీవితంలోనూ సమాజంలోనూ విలువలు కీలక భూమిక పోషిస్తాయన్నారు. ఒత్తిడి తగ్గించటంతో పాటు విలువలు పెంచేందుకు మంత్రులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరగతులు నిర్వహించామన్నారు. విలువల ద్వారా అవినీతి దూరమవుతుందని, భారత్‌కే సొంతమైన కుటుంబ విలువలు మరే దేశానికీ లేవని అన్నారు. దేశ ప్రజల్లో క్రమంగా మార్పు వస్తోందని.. రాజకీయాలు కూడా అందుకు అనుగుణంగానే మారాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో సాంకేతికత సాయంతో పారదర్శక పాలన అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 1100 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు తెలుసుకోవటం, పరిష్కరించటంతో పాటు ఓ అడుగు ముందుకు వేసి గూగుల్ తరహాలో ప్రజల సమస్యలను ప్రభుత్వమే తెలుసుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. సమాజానికి చెందిన సంపదను ఒక్కడే అనుభవించాలని చూస్తే అది దోపిడీ అవుతుందని.. సంపద సమాజానిది, ఆస్థి వ్యక్తిగతమన్నారు. జీవితంలో తృప్తి అనేది ముఖ్యమని.. ఎంత సంపద ఉన్నా తృప్తిలేకపోతే ఆనందం దక్కదని సూచించారు. పనిని ప్రేమిస్తూ.. ప్రశాంతంగా నిద్రిస్తానని సీఎం వ్యాఖ్యానించారు.

సహేతుకంగా విభజన జరక్కపోవటంతో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని.. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన సాయం రాష్ట్రానికి సరిగా రావటం లేదనే అసంతృప్తి ప్రజలందరిలోనూ ఉందని ఆయన చంద్రబాబు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అంటే పవర్ ఆఫ్ ఇన్నోవేషన్ అనే స్థాయిలో పనిచేస్తున్నామని.. అదే సమయంలో ఆనందమయ ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్నామన్నారు.

## గోస్తని నదిపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ

కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఉపాధ్యక్షులు జీవీ సుబ్బారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు. సురేశ్ ప్రభు కేంద్ర రైల్వే శాఖా మంత్రిగా ఉన్న సమయంలో అల్లూరి స్వగ్రామం పాండ్రంగిని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన మంత్రికి స్థానికులు పెద్దసంఖ్యలో స్వాగతం పలికారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఆర్థిక సహాయంతో నిర్మించిన ఉన్నత పాఠశాల, ఆర్ ఓ ప్లాంట్, డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. అల్లూరి ఇంటిలో ఉన్న అల్లూరి సీతారామరాజు, అతని తల్లి విగ్రహాలను సందర్శించారు. గోస్తని నదిపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, వివిధ పరిశ్రమలను సీఎస్ఆర్ నిధులతో చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. సురేశ్ ప్రభు ఆంగ్లంలో మాట్లాడగా... ఎంపీ హరిబాబు ఆయన ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.

## తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల

లోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. నిమిషం నిబంధన అన్నది విద్యార్థులను ఇబ్బంది పెట్టడానికి కాదని.. క్రమశిక్షణ కోసమని తెలిపారు.

పరీక్ష 10 గంటలకు అయితే విద్యార్థులు 9 గంటలకే అనుకుని సన్నద్ధం అయితే ఎలాంటి సమస్యలు ఎదురుకావన్నారు. పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చి అధికారులు అనుమతించలేదని బాధపడితే ఎవరూ ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో విద్యార్థులకు మీడియా అవగాహన కల్పించాలని సూచించారు. ఎంసెట్ పరీక్షను తొలిసారి ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సామాన్యుడికి సైతం సాంకేతిక ఫలాలందాలి

పెట్టుబడిదారులు పరస్పరం అందజేసుకోవడం జరిగింది. అంతకు ముందు నిర్వహించిన సదస్సులో



..., విస్ట్రాన్ సంస్థ డైరెక్టర్ గురురాజ్, బ్లాక్ పెప్పర్ ఓ టెక్నాలజీస్ సంస్థ సిఇఓ హరికృష్ణన్, ఇండియన్ సెల్యూలర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ మహేంద్ర, రాష్ట్ర ఐటి, కమ్యూనికేషన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. విజయానంద్ పాల్గొని రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ వికాసానికి చేపట్టవలసిన విధానాలు, ప్రోత్సాహాలపై చర్చించి, సదస్సులో పాల్గొన్న పెట్టుబడిదారుల సందేహాలను నివృత్తి చేశారు.



# మీకోసం కార్యక్రమానికి వినతుల వెల్లువ



విజయనగరం : జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 110 వినతులు అందాయి. సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. పించన్లు, భూసమస్యలు, విద్యుత్, సాగునీటి సదుపాయాలు, రెవెన్యూ తదితర సమస్యలపై అత్యధికంగా ఫిర్యాదులు అందాయి. గజపతినగరం మండలం ఆంధ్ర ప్రాజెక్టు ఎడమ కాలువ చివరి ఆయకట్టుదారుల పోరాట కమిటీ అధ్యక్షులు ఎల్.చిన్నంనాయుడు, కార్యదర్శి జి.శ్రీనివాసులనాయుడు ఎంపిటిసి కర్రి లక్ష్మి తదితరులు ఆంధ్ర ప్రాజెక్టు ఎడమ కాలువకు సంబంధించి చివరి ఆయకట్టు గ్రామాలైన సాలిపేట, కొత్తబగ్గాం, మధుపాడ, మరుపల్లి రైతులు వర్షాధారం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని ఆంధ్ర ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. విజయనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు బి.రాంబాబు, జి.శ్రీనివాస్, రైతులకు మినుము, పెసర పంటలకు కనీస మద్దతుధర కల్పించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. జియ్యమ్మవలస మండలం అంకవరం గ్రామానికి చెందిన అధికార హరికృష్ణ, ఫాల్గుణ తదితరులు 1942 నుండి సాగుచేస్తున్న దరిమిల ఇనాం భూములకు పట్టాలు మంజూరు చెయ్యాలని వినతిపత్రం సమర్పించారు. పార్వతీపురం మండలం బంటువానివలస గ్రామానికి చెందిన చందనపల్లి సావిత్రమ్మ తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్.ఆర్.పేకేజీతో పాటు ఎన్టిఆర్ గృహ నిర్మాణ పథకం నిధులు వర్తింపచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మెరకముడిదాం మండలం బుదరాయివలస గ్రామానికి చెందిన అట్టాడ అప్పలనాయుడు వ్యవసాయ బోరుకు విద్యుత్ సక్రమంగా అందటం లేదని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చెయ్యాలని కోరారు. గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామానికి చెందిన తామరాపల్లి రాధ ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. రామభద్రపురం మండలం కన్నంపేట గ్రామానికి చెందిన కోట సన్యాసిరావు రొంపల్లి రెవిన్యూ గ్రామంలో ఉన్న వ్యవసాయ భూమిని ఆన్‌లైన్ అడంగల్, వన్‌బిలో నమోదు చెయ్యాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతకుముందు నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్‌కు ఐదు ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు, డిపిఎం పద్మావతి, డుమా పిడి బొడ్డేపల్లి రాజగోపాల్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె.సునీల్ రాజ్‌కుమార్, ఉద్యానవన శాఖ డిడి పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ పిడి ఎ.ఇ.రాబర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.



# రమ్య హృదయాలయ ఆధ్వర్యాన మైక్యూర్ ఉచిత వైద్య శిబిరం




విశాఖపట్నం: మొగిలిపురం గ్రామంలో రామాలయం దగ్గర మైక్యూర్ హాస్పిటల్ వారు రమ్య హృదయాలయ ఫౌండేషన్ వారితో ఉచిత గైనిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిభిరాన్ని ప్రముఖ సినీనటి, రమ్య హృదయాలయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రమ్య శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సోని మరియు వైద్య బృందం 175 మందికి పరీక్షలు నిర్వహించారు.అవరమైన వారికీ ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిభిరంలో మొగిలిపురం గ్రామం మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్ లు, ప్రజలు పాల్గొన్నారు. మైక్యూర్ వైద్య బృందం మొగిలిపురం గ్రామం ప్రజలకి జనరల్ మెడిసిన్, స్త్రీలకు, పిల్లల వ్యాధులు,షుగర్, బీపీ, పొడువు మరియు బరువు పరీక్షలు నిర్వహించారు.

మొగిలిపురం గ్రామం ప్రజలకి మైక్యూర్ వైద్య బృందం మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రముఖ సినీనటి, రమ్య హృదయాలయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రమ్య శ్రీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు,కొన్ని ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి, వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. మైక్యూర్ హాస్పిటల్ వారు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయం వ్యక్తం చేసారు. ప్రజల కోసం మైక్యూర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న సామజిక కార్యక్రమాలను ప్రశంసనీయంగా ఉంటున్నాయన్నారు. మైక్యూర్ వారికీ రమ్య హృదయాల ఫౌండేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. మైక్యూర్ హాస్పిటల్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాడని అభినందించారు.

# వైభవంగా కాలభైరవ స్వామి మందిర శిఖర ప్రతిష్టా మహోత్సవం



గాజువాక: ఉక్కునగరం సెక్టార్-8లోగల శ్రీ కాలభైరవ స్వామి మందిర శిఖరప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. శిఖర ప్రతిష్ఠతో పాటు విగ్రహ మూర్తుల ప్రతిష్ఠ, శ్రీకాశీ విశ్వనాధ్, శ్రీ త్రిపురభైరవి అమ్మవార్ల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కాలభైరవ ఆలయ సేవా సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైకాపా నాయకులు తిప్పల నాగిరెడ్డి, ఉక్కు అధికారి మంత్రి నర్శింహామూర్తి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజ్యశ్రీ భాస్కరబట్ల ప్రసాద్‌శర్మ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు త్రినాధ్, శ్రీనివాసరావు, సేనాపతి, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సాఫ్ట్‌స్కిల్స్ ఉపయుక్తం

## రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు



సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు

ఆంధ్రా యూనివర్శిటీః దివ్యాంగ విద్యార్థులు సాఫ్ట్‌స్కిల్స్‌ను అభ్యశించడం వలన తమ ఉపాధి అవకాశాలను విస్తృతం చేసుకోగలరని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. ఏయూ దివ్యాంగ విద్యార్థుల కేంద్రంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రవిశ్వవిద్యాలయం సాఫ్ట్‌స్కిల్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. విద్యార్థులకు నిరంతరంగా సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో వెయ్యిమందికిపైగా విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణ అందించిన చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌ను అభినం దించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కేంద్రం చైర్మన్ ఆచార్య టి.సుబ్బారాయుడు, కన్వీనర్ ఆచార్య టి.బైరాగి రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ కె.సీతా మాణిక్యం, చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, డాక్టర్ కె.శాంతి, చైతన్య తదితరులు ప్రసంగించారు.

# డైమండ్ డెంటల్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం: ద్వారకానగర్ 3వలైనులో సోమవారం డైమండ్ డెంటల్ ఆసుపత్రికి ముఖ్య అతిధిగా ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యపరంగా మెరుగైన సేవలందించడమే ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా వస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు కూడా మంచి సేవలందించాలని కోరారు. ఎంపీ హరిబాబు మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో వైద్య అవసరాలు పెరుగుతున్నాయని, ప్రజలకు కావల్సిన అన్ని వైద్య సదుపాయాలు ఇక్కడే లభించే విధంగా ఆసుపత్రులు ప్రారంభమవుతున్నాయన్నారు. మంచి సేవలందించాలన్న ఉద్ధేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముత్తంశెట్టి శ్రీనివాసు, ఎమ్మెల్సీలు పప్పల చలపతిరావు, పీవీఎన్.మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పల్లా శ్రీనివాసరావు, డిఎంహెచ్‌ఓ డా.రోణంకి రమేష్ హాజరై ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.ఈర్లె సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆసుపత్రిలో పేదలకు అందుబాటు ధరలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, ఇంప్లాంట్స్, కాస్మోటిక్ సర్జరీలు, ఫిక్స్‌డ్ పళ్లసెట్లు, ట్రామాకేర్ తదితర సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్లె శ్రీరామమూర్తి, సనపల చంద్ర మౌళీ, కాశీ విశ్వనాథ్, పొట్టిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దింటమ్మ ఉత్సవాలు ప్రారంభం

రోలుగుంట : కుసర్లపూడి గ్రామంలో సోమవరం నుంచి శ్రీదేవి పెద్దింటమ్మ ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండి సింహాద్రి గ్రామ వీధుల్లో విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేశారు. సోమవారం విజయ ప్రతీక జెండా వెదురు ప్రతిష్ఠతో ప్రారంభించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు పోటెత్తారు.

## మార్చి 15 నుంచి

# భీమిలిలో నూకాలమ్మ ఉత్సవాలు



భీమునిపట్నం : స్థానిక గంటస్తంభం వద్ద వున్న నూకాలమ్మ ఉత్సవ కమిటి కార్యాలయంలో విలేఖరులతో ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. కమిటి అధ్యక్షులు వాసుపల్లి కొండ బాబు మాట్లాడుతూ నూకాలమ్మ ఉత్సవాలు మార్చి 15 నుంచి 18 తేది వరకు గణంగా నిర్వహించనున్నామని ,మార్చి 15 అర్థరాత్రి అమ్మవారి తొళేళ్ళు ఉత్సవంలో అనేక నేల వేషాలు, బళ్ళ వేషాలు,గ్రూప్ డాన్సులతొ తంగేటి పూల గరగ తో వీదుల్లో అమ్మవారిని ఊరేగిస్తూ తొళేళ్ళు ఉత్సవం ప్రారంభమవుతాదని, 16 సాయంత్రం అమ్మవారి అనుపు ఉత్సవం గణంగా జరుగుతుందని అన్నారు.

అన్ని జిల్లాల నుంచి భక్తులు వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తారని వారికీ ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,గంటస్తంభం స్టేజ్ వద్ద ,నూకాలమ్మ స్టేజ్ వద్ద,చిన్నబజార్ జంక్షన్, బీచ్ వద్ద వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే మార్చి 3 న అర్ధరాత్రి 12 గంటలకు చాటింపు కార్యక్రమం లో అమ్మవారిని తంగేటి పూల గరగ తో వీదుల్లో ఊరేగిస్తూ గ్రామంలోవున్న స్థానికి మార్కెట్ వద్ద వుంచుతారని అన్నారు.ఈ సమావేశంలో సెక్రటరి గా గిడుతూరి.శ్రీనివాసరావు , కోశాధికారి పలుకూరి.శ్రీనివాసరావు (క్లబ్ శ్రీను), అర్గ నైజింగ్ సెక్రటరి గా గాడు.అప్పలనాయుడు (ఆనంద్),కోఆర్డినేటర్ గా కాసరపు.ఎల్లాజీ,లు,భీమిలి టి.డి.పి. జోన్ అద్యక్షులు గంటా. నూకరాజు, ఉత్సవకమిటి సభ్యులు ఎం.లక్ష్మణరావు, కె.నాగేంద్రకుమార్,మారోజు సంజీవ్, మొకర నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# మంగమారిపేటలో సివిడ్ ని ఆవిష్కరించిన గంటా



భీమునిపట్నం : భీమిలి మండలం మంగమారి పేటలో మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు సివిడ్ ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయబాబు, ఎన్నారై ఫోరం కోమటి జయరాం,పైల ప్రసాదరావు, టి.డి.పి.జిల్లా కమిటి ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు, కోరాడ రాజబాబు, భీమిలి ఎం.పి.పి యరబాల. కృష్ణవేణి,అనిల్ ప్రసాద్ భీమిలి టి.డి.పి.జోన్ అధ్యక్షులు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంగమారి పేట రామాద్రి వద్ద గరికిన కింగ్ కుమార్తె వివాహ నిశ్చితార్థం కార్యక్రమం లో పాల్గొని వధువు వరుడులను ఆస్వీరదించారు.

# ప్రత్యేక హోదాకోసం జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలని కోరుతూ యువతకు ఉద్యోగ కల్పన కొరకు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన ప్రత్యేక హోదా సాధనకోసం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి పిలుపుమేరకు వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీగా కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రాయూనివర్శిటీలోని జోత్యరావుపూలే దగ్గర జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోరుతూ మార్చి 5న ఢిల్లీలో జరిగే ధర్నాలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ వై.యస్.ఆర్. విగ్రహం నుండి సిరిపురం వరకు మార్చి 27న ఉదయం 11గంటలకు భారీ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మార్చి 1న అన్నీ జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ప్రత్యేక హోదా కోసం జరిగే ధర్నాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల మనోభావాలు గౌరవించి ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన తెలుగుదేశం పార్టీ కేంద్రమంత్రులు, ఎం.పి.లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు టి.సురేష్ కుమార్, యువజన విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, కళ్యాణ్, సాయిక్రిష్ణ, సతీష్, ప్రసాద్ రెడ్డి, ఉమా, గౌతమ్, నవీన్, క్రాంతి కిరణ్, కిరణ్, నిషేధ్, చిన్నబాబు, వెంకటేశ్వర్లు రెడ్డి, బాలాజీ, మణి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులో పాల్గొన్నారు.

# వేడుకగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర

రాజాం: ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ప్రారంభమైన జాతర మంగళవారం వరకు జరుగుతుంది.

రెండవరోజు సోమవారం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న రాజాం కమిషనర్ బి.వి.రమణ**

రాజాం నగర పంచాయితీ కమిషనర్ బి.వి.రమణ దంపతులు సోమవారం శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ మేనేజర్ సర్వేశ్వరరావు, శ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయం మేనేజర్ శ్యామలరావు, తదితరులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించారు.

**ఆది, సోమవారాల రాత్రులు సందడే సందడి**

జాతర సందర్భంగా ఆదివారం సాయంత్రం పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. జెయింట్ వీల్, జూ, వాటర్ డ్రైవింగ్, కార్ రేసింగ్, రంగుల రట్నం తదితరమైనవి అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సలాది వెంకటరమణ కళాపరిషత్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు జరిగాయి.

**సిఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు**

రాజాం సిఐ వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. రద్దీ ఎక్కువగా వున్న సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా చోరీలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అప్పన్నను దర్శించుకున్న కేంద్రవాణిజ్య మరియు పరిశ్రమల శాఖామంత్రి సురేష్ ప్రభు




సింహాచలం: సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నారసింహస్వామి వారి దర్శనార్థమై కేంద్ర వాణిజ్యము మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ సురేష్ ప్రభు గారు సతీ సమేతంగా అప్పన్నను దర్శించుకొన్నారు వివిద కార్యక్రమములుపై విశాఖ వచ్చిన ఆయన అప్పన్న దర్శనార్థం సింహగిరి విచ్చేసారు మందుగా ఆయనకు దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ స్వాగతమ్ పలకగా మంగళవాయిద్యాలనడుమ గుడిలోని బేడామండపం గుండ ప్రదిక్షణ పిదప అంతరాలయంలో అర్చకస్వాములు ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం కప్పస్తంబ ఆలింగనం చేసుకుని స్వామి వారికి నమస్కరించారు అనంతరం బేడమండపం లో అర్చకస్వాములు ఆశీర్వచనములు అందించారు అనంతరం దేవస్థానం ఈ ఓ రాంచంద్రమోహన్ స్వామి వారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు .మీడియా వారితో మాట్లడుతూ అప్పన్న ఆలయం ఎంతో పురాతనమైన మహిమగల క్షేత్రమని స్వామిని దర్శించుకోవటం ఎంతో ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ లో ఎన్నో మహిమగల దేవాలయాలు ఉన్నాయని ఇవి పురాతనమైన దేవాలయాల అని ఇన్ని దేవాలయాలు అంధ్రప్రదేశ్ లో ఉండటం ప్రజల అదృష్టం అని ఇన్ని మహిమగల ఆలయముల దేవుళ్ళఆశీర్వాదం తో అంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఆయనఅన్నారు స్పెషల్ స్టేటస్ గురించి అడుగగా దేవాలయంలో రాజకీయాలు గూర్చి వద్దన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా మానవ వనరులు అభివృద్ధి శాఖమంత్రి గంటాశ్రీనివసరావు గారు ఎం ఎల్ సి మాధవ గారు 72 వ వర్డ్ ఇంచార్జి సి .విజయబాబు స్థానిక టిడిపి నాయకుల పాశర్ల ప్రసాద్ మరియు కర్రి స్వామి ,పీవీ నరసింహం సతివాడ శంకరరావు మరియు యితరనాయకులు పాల్గొన్నారు.



**చదువులో మంచి ప్రావీణ్యత వుండి, ఆర్థిక ఇబ్బందులు వల్ల చదవలేక పోతున్న పేద విద్యార్థిని కి ఆర్థికసహాయం అందించిన, స్వాతీ ప్రొమోటర్స్ ఎం.డి రమేష్ రెడ్డి.స్థానిక సీతమ్మ ధార ఎచ్.బి.కాలనీలో ఉంటున్న ఎస్.అభిశ్నేహ నారాయణ కాలేజీ లో ఇంటర్ మొదటి సంవ త్సరం చదువుతుంది, తండ్రి రమేష్ వెల్డింగ్ పనిచేస్తూన్నాడు,అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ కూతురికి పరీక్ష ఫీజు కట్టలేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న, స్వాతీ ప్రొమోటర్స్ ఎం.డి రమేష్ రెడ్డి విద్యార్థి పరీక్ష పీజుకు సంభందించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థి అభిస్నేహ తన పేదరికాన్ని జయించి ఉన్నత విద్య ను అభ్యసించాలని ఆకాక్షించారు.**

# కుటుంబకలహాలతో భర్తను హతమార్చిన భార్య



భీమునిపట్నం : భీమిలి మండలం కుటుంబకలహాలతో భర్తను హతమార్చిన సంఘటన కొత్త మూలకుద్దు గ్రామం లోని జరిగింది.పోలీస్ లు ఇచ్చిన వివరాలు ప్రకారం గ్రామంలో ఉంటున్న కొయ్య అప్పల స్వామి (38) భార్య కొయ్య ధనలక్ష్మి(30) కూలి పనులు చేసు కొని జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరి మధ్య గత కొద్ది రోజులుగా కలహాలు ఏర్పడిన నేపద్యంలో ఆదివారం రాత్రి ధనలక్ష్మి అప్పలస్వామి మెడను తాడు తో లాగడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అప్పలస్వామి మృతి చెందిన వెంటనే ధనలక్ష్మి భీమిలి పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపాయింది. వీరికి పాప,బాబు వున్నారు. వీరిద్దరు అమ్మమ్మ దగ్గర వుండి చదువు కుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజినిగిరిపాలెంలో

# శ్రీఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ



సింహాచలం: సింహాచలం 72 వ వార్డు సింహాచలం పరిది విజినిగిరిపాలెంలో శ్రీ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది ఈ నెల 24 న గణపతి పూజతో మొదలై 25 న ఆవాహన దేవతాపూజ మొదలగు పూజలు హోమాలు కావించి 26 న శ్రీ అంజనేయస్వామి విగ్రహప్రతిష్ట చుట్టుప్రక్కల గ్రామప్రజలు భక్తులు రాజకీయనాయకులు హాజరయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల పాశర్ల ప్రసాద్ ,కర్రి స్వామి, గంట్ల కిరణ్ బాబు, సతివాడ శంకరరావు, రాజనల సత్తిబాబు, నరవల అప్పరావు ఇతర నాయుకులు పాల్గొన్నారు.

# మరిడిమాంబ అతిథి గృహం ప్రారంభం

పరవాడ:మండలకేంద్రమైన పరవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ అతిథి గృహన్నిస్థానికశాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులుమీదగా సోమవారము ప్రారంభించారు.

ఈమరిడిమాంబ అతిథిగృహనికి సుమారు ఎనిమిది లక్షల నలభై వేలఐదు వందలు రూపాయలు వెచ్చించారు. ఈ కార్య క్రమంలో పరవాడ ఎంపిపిమాసవరపు అప్పలనాయుడు, జిల్లాప్రాధేశిక సభ్యులు పైల జగన్నాధరావు, పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు, ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసురావు, సిరపురపు అప్పల నాయుడు, పైలసన్యాశి రావుమాష్టర్ , టిడిపిమండలప్రదాన కార్యదర్శి పైలరామచంద్రరావు, అలయదర్మ కర్త చుక్కసన్యాశిరావు,జన్మభూమికమిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, మాజీ ఎంపిపి మాధంశెట్టి నీలబాబు, బండారుసత్యనారాయణ (రేషన్ డీలర్), చుక్క వెంకటరావు, రెడ్డిచిన్నా తదితరులు పాల్గొన్నారు.

# జల్లెలపాలెం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పరవాడ : మండలం లోని రావాడ పంచాయితీ పరిది జల్లెలపాలెం గ్రామం లో వెలసిన శ్రీ మరిడిమాంబ ఆలయం పునః నిర్మాణమునకు కు సోమవారం ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి శంకుస్థాపన చేసారు.ఆలయ నిర్మాణ మునకు గ్రామంలోని ప్రజలందరు చందాలు వేసుకుని నిర్మించుకోవడం శుభ పరిణామనని అన్నారు. అలాగే ఆలయం మండపం నిర్మాణము కొరకు ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు,పరవాడ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు,రావాడ సర్పంచ్ వియ్యపు లక్ష్మి,పరవాడ సర్పంచ్ చుక్కా రామునాయుడు, పరవాడఎంపీటీసీ సభ్యులుపైల శ్రీనువాసరావు, సిరపురపు అప్పలనాయుడు, జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శివియ్యపుచిన్న, జనసేనసేవాదళ్ సభ్యులుమోటూరు సన్యాశి నాయుడు, సింహాద్రి హోటల్ అదినేత రెడ్డి నాయుడు, సారిపల్లి జోగినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తరరైల్వే**

**టెండరు నోటీసు నెం. 89/2017-2018 తేది: 23.02.2018**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌ల ఆహ్వానం**

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు డాక్యుమెంట్ల ఖరీదురూ.లో | గడువు తేదీ |
|---|---|---|---|---|---|---|
| 01. | 08171160 | వైర్ స్టీల్ గాల్వనైజ్డ్ 8 ఎస్‌డబ్ల్యూజి (సాలిడ్) | 32793 కేజీలు | 49,100/- | 00 | 21.03.18 |

గమనిక : పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. ఇ-టెండర్ల పద్ధతి ద్వారా టెండర్లో పాల్గొనదలచిన సంస్థలు తమను పై వెబ్‌సైట్ నందు ఎలంక్ట్రానికలీ నమోదు చేసుకొన వలెను. ఇందు కొరకు వారు భారతప్రభుత్వ ఐటి చట్టం 2000 ప్రకారం ఆమోదిత సర్టిఫైయింగ్ సంస్థలనుండి క్లాస్ III డిజిటల్ సర్టిఫికెట్ (ఒక వేళ ఇప్పటివరకు పొందని ఎడల) పొందవలెను. ఇ-టెండరు పద్ధతిలో మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు.

**642/2018**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

# విజయభాను సంపాదకీయం

## ట్రూడో పర్యటన

ప్రపంచ దేశాల ముందు మన దేశంలో అన్నివర్గాల పట్ల సమభావం ఉందని సమర్థించుకోవడం కష్టం. భారత్ ఉదారవాద, బహుళ సమాజమనీ, ప్రజాస్వామ్య వ్యవస్థ అనీ పాశ్చాత్య సమాజాన్ని మెప్పించగలగాలె. ఇదే విధంగా సిక్కులు ఖలిస్థాన్ భావజాలం వైపు మొగ్గకుండా, మన రాజకీయ విలువలను బోధించాలె. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశం ఆచరిస్తున్న రాజకీయ విలువలే బలమైన ప్రచారాంశాలు.

కెనడా ప్రధాని ట్రూడో మన దేశంలో వారం రోజుల పాటు పర్యటించినా ప్రభుత్వం కానీ, మీడియా కానీ పెద్దగా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఒకప్పుడు జి7 కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన కెనడా పెద్ద దేశాలలో ఒకటి. రాజకీయాలలో చిన్న వయస్కుడు, ఉదారవాద నాయకుడు అయిన ట్రూడోకు ఇతర దేశాలలో రాక్‌స్టార్‌కు ఉన్నంత క్రేజీ ఉన్నది. కానీ ఆయన పట్ల మన ప్రభుత్వం, మీడియా పట్టనట్టు ఉండటానికి కారణం- ఆయన కెనడాలోని ఖలిస్థాన్‌వాదులతో చెట్టాపట్టాలేసుకు తిరుగడం. ఇతర పెద్ద దేశాల నాయకులు వచ్చినప్పటి మాదిరిగా, ట్రూడోను ప్రధాని మోదీ విమనాశ్రయానికి వెళ్ళి ఆహ్వానించలేదు. తన సహజశైలిలో ఆహ్వానం పలుకుతూ ట్వీట్ కూడా చేయలేదు. ట్రూడో తాజమహల్ సందర్శిస్తే జిల్లా అధికారులు తప్ప ఇతర పెద్దలు లేరు. గుజరాత్ సందర్శించినప్పుడు మోదీ వెంటలేరు. ట్రూడో పర్యటన ముగింపు దశలో మాత్రం శుక్రవారం నాడు ప్రధాని మోదీ ఢిల్లీలో స్వాగతం పలికారు. కొన్నిరంగాల్లో ఒప్పందాలు కూడా కుదిరాయి. అటు స్వదేశంలోని సిక్కులను ఆకట్టుకోవాలె, ఇటు భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకొని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలనేది ట్రూడో ఆశ. కానీ ఈలోగా ఖలిస్థాన్ సానుభూతి పరుడు జస్పాల్ అత్వాల్ వివాదం తలెత్తడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. ట్రూడో పర్యటన ఉదంతం ద్వారా అవసరమైతే భారత్ ఎంత కరుకుగా వ్యవహరిస్తుందో ఇతర దేశాలకు చాటినట్టయింది. భారత్ ఇంత కరుకుగా వ్యవహరించడానికి కెనడాలో, పాశ్చాత్య దేశాలలో సాగుతున్న ఖలిస్థాన్ కార్యకలాపాలు కారణం. పంజాబ్‌లో ఉగ్రవాదం మటుమాయమైనప్పటికీ, కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాద భావజాలం ఇంకా బలంగా ఉన్నది. ఒక్క కెనడాలోనే కాదు, పాశ్చాత్య ప్రపంచమంతా కొత్త రూపం లో ఇంకా బలమైన పునాదితో ఖలిస్థాన్ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఖలిస్థాన్ భావజాలం ఉగ్రవాద రూపంలో సఫలం కాదని భావించిన వారు ఇప్పుడు భిన్న పంథా చేపట్టారు. రెఫరెండం 2020 పేర రెండేండ్ల తరువాత ఖలిస్థాన్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ప్రచారోద్యమం సాగుతున్నది. కొద్ది కాలం కిందట కెనడా గురుద్వారాలలోకి భారతీయ రాయబారులు రావడాన్ని నిషేధించారు. ఇప్పుడు ఈ నిషేధం అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పాకింది. ఇటీవల పంజాబ్‌లో స్కాట్లాండ్‌కు చెందిన జగ్తార్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై హిందువాద సంస్థలకు చెందిన వారి హత్యకు బాధ్యుడనే అభియోగం ఉన్నది. దీంతో ఆయనను విడుదల చేయాలనే ప్రచారం విదేశాలలో సాగుతున్నది. కెనడా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్న వారు భారత వ్యతిరేక ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తుండటం గమనార్హం. ఖలిస్థాన్ ఉద్యమాన్ని తిరగదోడే పరిణామాలు భారత-కెనడా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. 1980 దశకంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పంజాబ్‌లో చెలరేగిపోతున్నప్పుడు, కెనడాలోని సిక్కుల నుంచి భారీగా మద్దతు లభించింది. కెనడా కూడా క్యుబెక్ రాష్ట్రంలో వేర్పాటువాదాన్ని ఎదుర్కొంటున్నది. ఫ్రెంచి మాట్లాడేవారు అధికంగా ఉన్న ఈ రాష్ట్రం కెనడా నుంచి వేరుపడాలనే వాదన ఉన్నది. వేర్పాటువాదం పాశ్చాత్య దేశాలలోనూ ఉన్నది.

అమెరికా కూడా ఒకప్పుడు అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాలు విడిపోవాలని యత్నించినప్పుడు. అత్యంత క్రూరంగా అణచివేసింది. అణచివేత విధానాలు సమర్థనీయం కాదు కానీ, పాశ్చాత్య దేశాలు తమకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నట్టు గా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. కెనడాలోని దాదాపు మూడున్నర కోట్ల మొత్తం జనాభాలో సిక్కులు నాలుగైదు లక్షల మంది ఉంటారు. కానీ వీరంతా కొన్ని ప్రదేశాలలో కేంద్రీకృతమై ఉండటం వల్ల వీరి ఓట్లు కీలకమైనవిగా మారాయి. ఉదారవాద భావజాలం గల జస్టిన్ ట్రూడో సిక్కుల పట్ల సానుభూతితో ఉంటున్నారు. మోదీ క్యాబినెట్‌లో కన్నా తమ మంత్రివర్గంలో ఎక్కువమంది సిక్కులు ఉన్నారని ట్రూడో వ్యాఖ్యానించారు. ఖలిస్థాన్ అనుకూల ఖాల్సా సమావేశానికి ఆయన హాజరయ్యారు.

## ప్రాణాంతకమైన ప్లాస్టిక్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులోని భారతి రైసుమిల్లులో ప్రాణాంతకమైన ప్లాస్టిక్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రయత్నాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దార్ వారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి రైసుమిల్లు సమీప నివాసులు బొబ్బా వెంకటనారాయణ (బాబ్జీ), దాసరి ఆకులయ్య, శ్రీపతి వీర్రాజు, పి.భారతి, పి.జోషప్‌రాజు, డేవిడ్‌రాజు తదితరులు వినతిపత్రం అందజేసారు. ఈ ప్రజావాణీలో దీంతో పాటు ఆలమూరు నుండి అన్యాక్రాంతమైన అస్సైన్డ్ భూములు ఇప్పించాలని పలువురు లబ్దిదారులు అందించిన వినతిపత్రం మాత్రమే అందాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పద్మావతి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ ఎన్.పోసమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, పలుశాఖల క్రిందస్థాయి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలలో వైద్య పరీక్షలు



ఆలమూరు : స్థానిక రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో ఆలమూరు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాజమండ్రి అకీరా కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 60 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 10మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించగా 5గురిని ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. డా॥ హరిప్రియ, డా॥ సరితలు వైద్య పరీక్షలు నిర్వహించారు.

అలాగే రాజమండ్రి వారి స్మైల్ డెంటల్ ఆసుపత్రివారిచే నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 40మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. డా॥ డి. కిరణ్‌కుమార్, డా॥ సుశాంతి, డా॥ దివ్యతేజ, ఏఓ కె.సి. చౌదరి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, జి.వి.ఎస్. సత్యనారాయణ, కోశాధికారి ఎ.సత్యపండు, ఎన్. పట్టాభిరామయ్య, సిహెచ్.వి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపరిషత్ కార్యాలయంలో అవగాహనా సదస్సు

భీమునిపట్నం : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో చెత్తనుండి సంపద తయారి పద్దతులపై సర్పంచులకు ఎం.పి,టి.సి.లకు అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్ ఇ.నాగలక్ష్మి , ఎం.సంతోష్ కుమార్ చెత్త నుండి సంపద తయారి పద్దతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి యరబాల క్రిష్ణవేణి ,ఎం.పి..డి.ఓ.కె.హరిప్రసాద్, విస్తరణ అధికారి కుమార్,సర్పంచులు ఎం పి.టి.సిలు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో గాయత్రీ మంత్రం

చండీగఢ్: పాఠశాలల్లో విద్యార్థులు ఉదయం ప్రార్థనగా గాయత్రీ మంత్రం జపించాలని హరియాణాలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల ప్రిన్సిపాల్స్, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రామ్ బిలాస్ శర్మ తెలిపారు. దైవ ప్రార్థనల్లో గాయత్రీ మంత్రానికి సమున్నత స్థానం ఉందనీ, అందుకే ప్రార్థనా గీతంగా మార్చామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గీతా శ్లోకాలను పాఠ్యాంశాలుగా చేశామని వివరించారు.

## కాంట్రాక్టర్స్ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

విశాఖపట్నం: జిఎస్టీ వలన వస్తున్న ఇబ్బందులు తొలగించి తమకు రావలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.తాతాజీ డిమాండ్ చేశారు. వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్రంలో వున్న అన్ని కాంట్రాక్టర్ల యూనియన్‌లు ఒక్కటిగా ఏర్పడి, జేఏసీను ఏర్పాటు చేసుకున్నామన్నారు. వారంరోజుల్లో తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మార్చి 7వతేదీన తమ సమస్యలపై జేఏసీ అమరావతి వెళ్ళనున్నామని, సీఎస్‌ను కలిగి విన్నవించుకుంటామన్నారు. తమ డిమాండ్లు పరిష్కారం చేయని యెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో కళ్ళద్దాలు పంపిణి



భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో 186 మంది నిరుపేదలకు కళ్ళద్దాలు పంపిణి చేశారు. ఇదివరలో నిర్వహించిన ఉచిత నేత్ర శిభిరం లో కంటి అద్దాలు అవసరమైన వారిని ఎంపిక చేశారు. వారికి కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చేతుల మీదగా నిరుపేదలకు కళ్ళద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టరులు కె.ఎస్.ఎన్ మూర్తి. కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల. బానోజిరావు, కె.విజయబాబు,వి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ వున్న ప్రతీ పేద విద్యార్ధులకు తమ సహకారం వుంటుంది – చల్లా

ఆలమూరు : విద్యలో ప్రతిభ వున్న ప్రతీ పేద విద్యార్ధులకు తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని మండల కాపు సంఘం అధ్యక్షులు, డా॥ వైయస్సార్‌సిపి సేవాదల్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు అన్నారు. ఇటీవల సిఏసిపిపిలో స్టేట్-4 ర్యాంక్ సాధించిన మడికి గ్రామానికి చెందిన పేద విద్యార్ధి కొండ్రెడ్డి శివసత్య అఖిల్‌ను అభినందిస్తూ సోమవారం ఆయన స్వగృహంలో ఆలమూరు కాపుసంఘం సహకారంతో ఆయన చేతులు మీదుగా రూ.10వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని అఖిల్‌లా ప్రతీ ఒక్కరూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, డి.పి.రావు, బరంపురం శ్రీను, చిన్నం హరిబాబు, కొమ్మిశెట్టి శ్రీను, అయితిరెడ్డి ప్రసాద్, కొమ్మిశెట్టి తాతారావు, కాపు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## సమయం కవి

### 'వితేక్షణ'

వితేక్షణ ఉంటే... ఉంటే;
విజయం నీదే... నీదేరా!
మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా!
మత్తులోన పడితే గమ్మత్తు గచితౌదూరా!
ముందు... ముందుకొస్తున్నాయి
పెద్ద పరీక్షలు
వేకువజామున లేచి చదువుకొమ్మురా!
అలా అన్నానని కంఠస్తా చెయికురా!
పరిజ్ఞానముతో చదువుకొమ్మురా!
లేకుంటే ఫస్టుక్లాస్ వాడివల్లా!
థర్డ్ క్లాస్ అయ్యేవురా! ...॥వితేక్షణ॥
చెట్టు కొమ్మపై ఆవలిఒడ్డున ఉండి
కొమ్మను నరకకురా!
క్రిందపడి అంగవైకల్యుడు వౌదువురా!
ముందుకు దూసుకుపొమ్మని
శ్రీశ్రీ అన్నాడని ముందుకు పోకురా!
వెనుకై పోకుండా ఉండమని ...॥వితేక్షణ॥
మల్ల యుద్ధములో జరాసంధుడి తోడలు
విరిచిన బీమునకు అవి వ్యతిరేక చేయిమని
సూచనలు శ్రీ కృష్ణుడు ఎందుకిచ్చాడు
అలా చేస్తే జరాసంధుజ మరణిస్తాడని
గురువుల సూచనలు పాటిస్తే విజయం తథ్యమని ...॥వితేక్షణ॥
వితేక్షణ ఉంటే;
కురుక్షేత్ర సంగ్రామము జరిగేనా!
నిండు సభలో ద్రౌపతిని వస్త్రాభరణ
చేసే వాళ్లా కౌరవులు
వితేక్షణ ఉంటే;
అభలలపై యాసైడ్ దాడులు చేసేవాళ్లా!
ఉరిశిక్షలకు బలియైయేవాళ్లా! ...॥వితేక్షణ॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం : 7702977293

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: ద్వాదశి మ.12.52; పుష్యమి రా.2.41; ఉ.వ.11.44ల 1.14.
మంగళవారం 27-02-2018

a **మేషం** : ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందర పాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసుకుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. b **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. c **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. d **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. f **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభ కార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. g **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అను కూలత, దైవదర్శనం కలుగును. h **వృశ్చికం** : ఆర్ధిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరిం తగా శ్రమించవలసి ఉంటుంది. i **ధనుస్సు** : బంధు మిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కా రం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. j **మకరం** : వ్యవహా రానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరిచయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్క చేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలిం చిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. L **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరి చయాలు లాభించును. శుభమూలక ధనవ్యయం, విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్ధిక లావాదేవీలు సంతృప్తి, ధైర్యంతో కూడిన పనులు చేస్తారు.

## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

సంకీర్తన



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# అతి వేగం- అనర్థం

**- మన ప్రాణాలు మన చేతిలోనే ఉన్నాయి - మన నిర్లక్ష్యమే మన ప్రాణాలకు హాని - ఎంపీ తోట నరసింహం**

పెద్దాపురం: అతివేగంగా మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాహనాలను వినియోగించడం దినచర్యలో భాగం అయిందని, దానివలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవని, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మహారాణీ కళాశాలలో తూ॥గో॥జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలోనినిర్వహించిన మీ భద్రత కుటుంబానికి రక్ష - రహదారిపై అప్రమత్తతగా ఉండండి అన్న అంశంపై



విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వాహన దారులు నిబంధనలు పాటించకపోవడం, వాహనంపై 3,4 మంది ప్రయాణించడం, అతి వేగం - కంట్రోలు తప్పడం- ఇతర వాహనాలతో పోటీ పడడం, డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్లు వాడడం వంటి అనేకమైన నిర్లక్ష్యమైన పనుల వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. అందువలన ప్రభుత్వం ప్రజల ప్రాణాలు రక్షించడానికి, వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు చేపట్టిందని అన్నారు. లైసెన్సు, ఇన్స్యూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మన ప్రాణాలు - మనమే కాపాడుకోవాలని విద్యార్థులను కోరారు. డిఎస్పి సిహెచ్.రామారావు మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తి ప్రమాదం వలన మరణిస్తే ఆ కుటుంబం మొత్తం వేదనకు గురి అవుతుందని, ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిర ఆశాలత పీటర్, ఎం.వి.ఐ.పద్మాకర్, తోట అమ్మన్న, ప్రభాకరరావు, ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



**మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఎంపీ తోట నరసింహం**

పెద్దాపురం: కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం ఆకస్మికంగా పెద్దాపురం బ్యాంక్ కాలనీలో గల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి వచ్చారు. ఎం.ఆర్.కళాశాలలో నిర్వహించనున్న 'అతివేగం- అనర్థం' అన్న అవగాహన సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కార్యాలయంలో లైసెన్స్ దారులకు ఆన్‌లైన్‌లో వేలిముద్రలు పడుతున్నది, లేనిది పరిశీలించారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పద్మాకర్, తోట అయ్యన్న, సిబ్బంది సత్యప్రసాద్, రంది సత్యనారాయణ, తూతిక రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంకై విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

నర్సీపట్నం : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సిఐటియు ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేసు రేటు రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు 20లక్షలు ఎక్స్‌గ్రేషియా కల్పించాలన్నారు. మరణాంతరం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.సత్తిబాబు, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## విజయగనరంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల ధర్నా

విజయనగరం: జీతాలు చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు సోమవారం ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గత కొన్ని నెలల నుంచి జీతాలు చెల్లించలేదని వారు ఆరోపించారు. బకాయి పడ్డ రూ..20 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు వారిని చెదరగొట్టేందుకు యత్నించారు. దీంతో పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. నిర్వాహకుల ఆందోళనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

## డిఇసి మాత్రలు, ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విజయనగరం : బోదవ్యాధి నియంత్రణకు పంపిణీ చేస్తున్న డిఇసి మాత్రలను అందరూ వినియోగించాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరం వద్ద వైద్య ఆరోగ్యశాఖాధికారులు డిఇసి మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మీకోసం కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు డిఇసి మాత్రలు, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

## ఘనంగా విగ్రహప్రతిష్టతలు

విజయనగరం: స్థానిక రింగ్‌రోడ్ నందు నూతనంగా నిర్మించిన ఆలయాల్లో శ్రీఆంజనేయస్వామి, షిర్డిసాయినాథ, శ్రీయల్లమాంబ విగ్రమాలను ఆలయ అర్చకులు సోమవారం ప్రతిష్టించారు. ముందుగా ఆలయశిఖరయంత్ర ప్రతిష్ట, తదుపరి భక్తులు తమలపాకులతో పూజలు, వేదపండితుల హెూమాలతో ఆలయ ప్రతిష్ట మంగళతూర్యాల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులుతరణిగంటి సంతోష్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఆలయ నిర్వాహకులు బి.రమేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగింది.

### పేదోడికి గృహాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కొయ్యూరు: ప్రతీ పేదవాడికి పక్కా గృహం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివి.ప్రసాద్ అన్నారు. సోమవారం మర్రివాడ పంచాయతీలో గుడ్లపల్లి గ్రామంలో పలు ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిర్దేశిత లక్ష్యం మేరకు ఇప్పటికే 2.5లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో 15 రోజుల వ్యవధిలో 3లక్షల కొత్త ఇళ్లు పనులు ప్రారంభానికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతుందన్నారు. 2022 సంవత్సరానికి అర్హులందరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా గృహ వసతి కల్పించాలన్న దృడసంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 1.50లక్షల ఇళ్లు మంజూరు కాగా నియోజకవర్గంలో 1000 ఇళ్లు పైబడి 20 రోజుల్లో శంకుస్థాపన పూర్తి చేయాలని, అర్హులందరిని గుర్తించి పూర్తిగా పక్కా గృహం మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే ఆగిన ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా రూ.25వేలు ఇస్తుందన్నారు. అలాగే తాగునీరు గ్రామాల్లో సిసి రోడ్లకు నిధులు మంజూరుతో పాటు ఈ వేసవికి తాగునీటి ఎద్దడి లేకుండా అధికార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, జెడ్పీటీసీ గాడి సత్యనారాయణ, ఎంపిడిఒ ఇమ్మానుయేల్, మార్కెట్ యార్డు ఛైర్మన్ దుశ్చరి చిట్టిబాబు, హౌసింగ్ డిఇ నాగరాజు, జెఇ బాబ్జి, స్పెషల్ ఆఫీసర్ బోడం నాయుడు పాల్గొన్నారు.

### వరి కుప్ప దగ్ధం

నాతవరం: సోమవారం ప్రమాదవశాత్తు గన్నవరం గ్రామానికి చెందిన లగుడు నాగరాజుకు చెందిన వరి కుప్ప దగ్ధమైంది. తాను కౌలుకు భూమి తీసుకొని సాగు చేశానని, సాగు చేసిన తర్వాత ఈ ప్రమాదం జరగడంతో తీవ్ర నష్టపోయినట్లు ఆయన వాపోతున్నారు. ఈ వరి కుప్ప దగ్ధంతో రూ.65వేల ఆస్తి నష్టం సంభవించిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరాడు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 7 గంటలకు స్నపనము, అభిషేకం నిర్వహించారు. అనంతరం 10 గంటలకు వేదపండితులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ట్రస్ట్ సభ్యులు నారాయణంశ్రీనివాస్, నీరజవల్లిదంపతులు, చంద్రకళ, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయండి

### రాష్ట్ర క్రీడల అభివృద్ధి శాఖ మేనేజింగ్ డైరక్టరు బంగార్రాజు

విజయనగరం: క్రీడా స్థలాలు పరిశుభ్రంగా, క్రీడలకు అనుగుణంగా తయారుచేసి ఉంచాలని రాష్ట్ర క్రీడల అభివృద్ధి శాఖ మేనేజింగ్ డైరక్టరు బంగార్రాజు అన్నారు. సోమవారం క్రీడలను అభివృద్ధి చేసే నిమిత్తం క్రీడా స్థలాలలను పరిశీలించేందుకు ఎం.డి.గుఋపూర్ పేట స్థలాలు ్న పరిశీలించారు. గుఋపూరు పేటలో కేటాయించిన క్రీడా స్థలంలో గడ్డి వాములు ఉండటం చూసి వెంటనే వాటిని తొలగించాలని క్రీడలకు అఋగుణంగా తయారుచేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు తయారుచేయనందుకు గ్రామ సర్పంచుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి ఆయన యువభవన్ సందర్శిచారు. యూత్ అడ్వాన్సుమెంటు శాఖ విజయనగరం కణపాకలో నిర్మిస్తున్న యువభవన్ నిర్మాణం పనులను పర్యవేక్షించారు. స్థలాలాన్ని చదును చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. మంచి కాంట్రాకర్‌కు పనులు అప్పగించి భవనం డిజైన్ చక్కగా వచ్చేలా చూడాలని తెలిపారు. భవనం డిజన్ ప్రతిని ప్రధాన కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విజ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.నత్యనారాయణ, క్రీడాబివృద్ధి అధికారి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్లీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏన వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

# అర్హులకు పట్టాభూములు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ డిమాండ్**

మాకవరపాలెం ; అనర్హుల చేతుల్లో ఉన్న మాకవరపాలెం మండలం జి.కోడూరు రెవెన్యూ పరిధిలోని డి-పట్టా భూములను అర్హులైన పేదలకు అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి తాతబ్బాయి ఆధ్వర్యంలో సోమవారం మాకవరపాలెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ గతంలో ఇక్కడ సర్వేయరుగా పనిచేసిన చిదంబరం తన కుటుంబ సభ్యుల పేరున భారీగా డిపట్టా భూములు పొందారని, రామారావు అనే బడా వ్యాపారి 50 ఎకరాల్లోని ప్రభుత్వ భంజరు భూమిని ఆక్రమించుకొని సాగుచేస్తున్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఏదైన సమస్యలపై వస్తే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని జిల్లా కార్యవర్గ సభ్యులు విమల పేర్కొన్నారు. అనంతరం ఎస్సై విజయ్‌కుమార్ రంగ ప్రవేశం చేసి, ఆందోళనకారులను శాంతిపజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కోడూరు రెవెన్యూ పరిధిలోని భూములపై గ్రామ సభలను నిర్వహించి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మేకా సత్యన్నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాన దొరబాబు, కార్మిక సంఘం కోశాధికారి నల్లబెల్లి శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన కారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ తారకేశ్వరి, ఎస్సై విజయ్‌కుమార్

# నేడు భారీ అన్నసమారాధాన

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెంలో గాయత్రీ మాతా 9వ వార్షికోత్సవం సందర్భంగా మంగళారం భారీ అన్నసమాధాన కార్యక్రమం నిర్వహించారు.యల్లపు రామునాయుడు(భక్తుడు రామునాయుడు) సుమారు 50 సంవత్సరాల క్రితం శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంను కొలకొల్పి పూజా కార్యక్రమాలు జరిపేవారు. 2010వ సంవత్సరంలో కొత్త గుడి నిర్మించి విఘ్నేశ్వరుడు, గాయత్రీ మాతా, శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ జరిపించేవారు. ప్రతీ సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం మూడు రోజులు ఓం నం:శివాయ అనే నామస్మరణతో చుట్టుపక్కల 16 గ్రామాల వారు భజన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం భారీ అన్నసమాధాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం రామునాయుడు కుమారుడు పరమేశ్వరరావు, పెంటకోట నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి జయలక్ష్మి, భీమరశెట్టి జయలక్ష్మి, ఎల్ఐసి ఏజెంట్ యల్లపు పైడియ్య నాయుడు, కౌన్సిలర్ గోపి పాల్గొన్నారు.


భజన జరుగుతున్న దృశ్యం

# ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు

## జిల్లా ఎస్పీ పాలరాజు

విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యధవిభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు,చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. గరుగుబిల్లి మండలం గొట్టివలసకు చెందిన సావిత్రమ్మ ఫిర్యాదు చేస్తూ తన చిన్న కుమారుడు చనిపోయిన తరువాత కోడలు తమకు చెందిన వ్యవసాయ భూమిలో వాటా కావాలని, దౌర్జన్యానికి

పాల్పడుతున్నట్లు, ఇటీవల తమను కొట్టి భూమిని కూడా ఆక్రమించుకున్నట్లుగా ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పూర్తి స్థాయి విచారణ చేపట్టి, వాస్తవాలను తనకు నివేదించాల్సిందిగా పార్వతీపురం ఎఎస్పీని ఆదేశించారు. చీపురుపల్లి మండలానికి చెందిన మహేష్‌కు అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులతో ప్రాణ భయం ఉందని, న్యాయం చేయాల్సిందిగా ఎస్పీగార్కి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పూర్తి స్థాయి విచారణ చేపట్టి, వాస్తవాలను తనకు నివేదించాల్సిందిగా చీపురుపల్లి ఎస్ఐను ఆదేశించారు. పార్వతీపురంనకు చెందిన ఉమా శంకరరావు ఫిర్యాదు చేస్తూ తమకు చెందిన ఇంటి స్థలంలోకి అక్రమంగా ప్రవేసించి, ఫెన్సింగును తొలగించినట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ కొమరాడ ఎస్ఐను ఇరు వర్గాలను పిలిపించి, డాక్యుమెంట్లును పరిశీలించి, కోర్టును ఆశ్రయించాల్సిందిగా సూచించాల్సిందిగా ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన రామారావు ఫిర్యాదు చేస్తూ తన కుమారుడు తన బాగోగులు చూడడం లేదని, తనకు చెందిన ఇల్లు, బ్యాంకు పుస్తకాలను కూడా స్వాధీనపర్చుకున్నారని, న్యాయం చేయాల్సిందిగా ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విజయనగరం 2వ పట్టణ సిఐను ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. విజయనగరం మండలం ద్వారపూడికి చెందిన జామిదేవిని అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు కులం పేరుతో దూషించినట్లు, వారి ఇంటి ముందుగల షాపును తీసివేయాల్సిందిగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసి, న్యాయం చేయమని కోరారు.

ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విజయనగరం రూరల్ ఎస్ఐను పూర్తిస్థాయి విచారణ చేపట్టి, వాస్తవాలను నివేదించాల్సిందిగా ఆదేశించారు. చీపురుపల్లికి చెందిన శ్రీను ఫిర్యాదు చేస్తూ తన భార్యతో తనకు విభేదాలు ఉన్నట్లు, పెద్ద

మనుష్యల సమక్షంలో తగువులు పరిష్కారం కాగా, ఎవరికివారు ప్రశాంతంగా జీవిస్తున్నట్లు, ఇప్పుడు దుర్గారావు అనే వ్యక్తి తనను బెదిరిస్తున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చీపురుపల్లి ఎస్ఐను ఆదేశించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని ఎస్పీ పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ రామకృష్ణ పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 236 / 2017**

**BETWEEN:**

**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd, Narsipatnam Branch, Visakhapatnam** ... **Disputant**

**AND**

**Sri. P.Ganeswara Rao & Others** ...**Opponents**

**OP 2 :** Konta Kumari, W/o.Manmohan Chand, Hindu, Aged 32 years, R/o.D.No.0-07, Peda Gullelu (Village), Peda Bayalu (Mandal),Visakhapatnam (Dist)

**OP 4 :** Pasupuleti Naga Sakunthala, W/o.Chinnabhai, Hindu, Aged 40 years, R/o.D.No.-34, Near T.W.APR College, Gudem Colony, G.K.Veedhi (Mandal), Visakhapatnam (Dist).

**NOTICE.**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **12-03-2018** at 10.30 A.M in default of your apperance on that day the Dispute will be heard and determined in your absence.

Adjournment Date : **12-03-2018**

Sri. A.VENKATESWARA RAO,
& Sri.P.RATNA KUMARI,
ADVOCATES,
VISAKHAPATNAM.

# సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## - ఎస్పీ విశాల్ గున్ని



కాకినాడ : ప్రజా సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులతో అర్జీదారుల సమక్షంలో మాట్లాడి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని ఆదేశించారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు హాజరై తమ సమస్యను ఎస్పీ విశాల్‌గున్నికి స్వయంగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమానికి 36 అర్జీలురాగా ఎస్పీ అర్జీలను పరిశీలించారు.

# దియేటర్, షాపింగ్ కాంప్లెక్స్‌లలో పార్కింగ్ ఫీజులు వసూలు చేయరాదు

రావులపాలెం : షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో, మల్టీ ప్లెక్స్ దియేటర్లలో పార్కింగ్ ఫీజులు వసూళ్ళు అక్రమమని దియేటర్, షాపింగ్ కాంప్లెక్స్ యాజమాన్యాలు వినియోగదారులుగా ఉన్న ప్రజలకు ఉచిత పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసి ఉండగా వారిపై పార్కింగ్ చార్జీల పేరుతో ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఈ దౌర్జన్యపూరిత వసూళ్ళను ఖండి స్తూ ఆశ్రా ఫౌండర్ హబీబ్ సుల్తాన్ ఆలీ పిలుపు మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు అన్ని జిల్లా కలెక్టర్లకు ఇదివరలో హైకోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంటు కాపీని, రిఫరెండమ్‌లను ఇవ్వనున్న ట్లు అమలాపురం ఆశ్రా అధ్యక్షులు చెల్లు బోయిన ఉమా మహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టు ఇన్‌చార్జ్‌గా నెల్లూరుకు చెందిన సుధీర్ శివలంకిని నియ మించినట్లు ఫౌండర్ ఆలీ తెలిపారని ఆయన అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, దియేటర్ల నిర్మాణ సమయంలో పార్కింగ్ ప్రదేశాన్ని నిర్దేశించి పర్మిషన్లు పొందిన యాజమాన్యం ఎటువంటి పార్కింగ్ ఫీజులు వసూలు చేయరాదన్న నియమ నిబంధనలు ఉన్నా వినియోగదారుల నుండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.

తక్షణం అన్ని సినిమా హాళ్ళలో, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో పార్కింగ్ పీజులు రద్దు చేయాలని, జిల్లా ప్రజలందరూ ఉచిత పార్కింగ్ చేసుకునేలా తగిన ఉత్తర్వులు జారీచేయాలని అధికారులను ఆశ్రా టీమ్ ఈ సందర్భముగా కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరి వాకలపూడి సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ప్రకాష్, డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాకలపూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతులతో అంబులెన్స్ పునః ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



చోడవరం : చోడవరం కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.1.5లక్షలతో పూర్తి స్దాయి మౌళిక వసతులతో అంబులెన్స్‌ను సోమవారం స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. గతంలో ఎం.పి నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్సులో మౌళిక వసతులు కరువయి నందున వినియోగంలోకి తీసుకురాలేక పోయామని ఎమ్మెల్యే తెలిపారు. అంబులెన్సులో ఆక్సిజను, ఈ.సి.జి, ఏ.సి, బి.పి, తదితర పరికరాలన్నింటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపధ్యంలో 27.08.2015లో రూ.8 లక్షలు ఖర్చుతో అనకాపల్లి ఎం.పి.ముత్తంశెట్టి శ్రీనువాస రావు నిధులతో ఆసుపత్రికి అంబులెన్సు ఏర్పాటు చేసారు. అప్పట్లో రూ.4.5 లక్షలు వ్యాను ఖర్చులు పోను మిగిలిన నిదులు అంబులెన్సులో వైద్య పరికరాలు కొనుగోలు చేస్తున్నట్లు ఎం.పి. తెలియజేసారు. దీనిపై స్దానిక ఎమ్మెల్యే సోమవారం పున:ప్రారంభించిన అంబులెన్సు విషయంపైన, ఎం.పి. గతంలో ఇచ్చిన వాగ్దానాలపైన పొంతన కుదరడం లేదని స్దానికులు విమర్సిస్తున్నారు. అయితే గతంలో ఎం.పి. ఇచ్చిన నిధులు ఎమయినట్లు అని గ్రామస్దులు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల వేడి 'రాజు' కుంటున్నాదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అంబులెన్సు ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు వైదేహి, ఆసుపత్రి కమిటీ ఛైర్మను దేవరపల్లి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

యానాం : ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో గతంలో సంబంధిత విభాగాలు అవకతవకలకు పాల్పడ్డాయని అదే కొనసాగితే కఠిన చర్యలు తప్పవని మద్రాసు హైకోర్టు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులను జారీచేసింది. వీటిని పాలనా సంస్కరణల విభాగం అండర్ సెక్రటరీ ఎం కన్నన్ అన్ని ప్రభుత్వ శాఖలకు పంపించారు. ఉద్యోగాల నియమకవిషయంలో అక్రమాలను గుర్తించి చర్యలు తీసుకోవడం ప్రభుత్వం బాధ్యత ఇకపై అక్రమాలు జరిగితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులో పేర్కొన్నారు. పర్మినెంట్ పోస్టులకు తాత్కాలిక నియమకాలు జరిపి సదరు అభ్యర్థులలో తప్పుడు ఆలోచనలకు అవకాశం ఇవ్వడం తద్వారా అక్రమాలకు అవకాశం కల్పించడం దుర్వినియోగం క్రిందకు వస్తుందని అ క్రమ నియమకాలను క్రమబద్ధీకరించే అధికారం కోర్టులకు లేదని దేశం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పింది అత్యున్నత న్యాయస్థానం సూచనలను రాష్ట్రాలు అనుసరించితీరవలసిందేనని కన్నన్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రక్తదానం చేసినవారికీ సన్మానం

తాళ్లరేవు : ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటానికి 50 సార్లు రక్తదానం చేసిన దాతలను రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఇ.మల్లవరంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బలభద్రరాజు, దాతలను దుశ్శాలువ, మెమోంటాలతో సత్కరించారు. ఇ.మల్లవరానికి చెందిన దూళ్ళపూడి వెంకటరమణ 50 సార్లు రక్తదానం చేసినందుకు బ్లండ్ బ్యాంక్ అధ్యక్ష కార్యదుర్శులు, బలభద్రరాజు, శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వర్మ, రోటరీ బ్లడ్ బ్యాంక్ వైద్యులు కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గరుడ వాహనోత్సవం



రావులపాలెం : రావులపాలెంలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నవమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు మోహిని అవతారంలో పల్లకి ఉత్సవము నిర్వహించారు. ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు, వాడపల్లి కమల నాదాచార్యులు బ్రహ్మత్వంలో ఉదయం స్వామి వార్కి సుప్రభాత సేవ, అర్చన అనంతరం 108 మంది దంపతులతో సామూహిక వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించారు. గోవింద మాలదారుల గోవింద నామస్మరణలతో, కోలాట బృందాలతో, రామడోలు వాయిద్యాలతో, కేరళ వాయిద్యాలతో, భక్తజన సందోహ భగవన్నామ స్మరణలతో అత్యంత రమణీయముగా గరుడ వాహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి, పడాల బాపిరెడ్డి, మేడపాటి సూర్యనారాయణరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యులు, అప్పన గంగాధరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన సినీ నటుడు జెమిని సురేష్

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ప్రముఖ సినీ నటుడు జెమిని సురేష్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతము పలికారు. దర్శనానంతరం వేదపండితుల ఆశీస్సులు తరువాత శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తాను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం గ్రామానికి చెందిన వాడినని, పలు తెలుగు చిత్రాలలో నటించానని త్వరలో చిరంజీవి హీరోగా నటించే సైరా వంటి పలు తెలుగు చిత్రాలలో నటిస్తున్నానని చెప్పారు.

# ఈతకోటలో దళిత తేజం తెలుగుదేశం



రావులపాలెం : దళితుల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట నియెజక వర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం మండల పరిధి ఈతకోటలో ఎస్సీసెల్ అధ్యక్షులు గాఢి క్రిష్టాఫర్ అధ్యక్షతన జరిగిన దళిత తేజం - తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా బండారు సత్యానందరావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కోరం జయకుమార్‌లు పాల్గొన్నారు. ముందుగా అంబేధ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా దళితవాడలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, దళితుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతిపక్ష నేత కుడిపూడి శ్రీనివాస్, గుత్తుల పట్టాభి రామారావు, వెలగల శ్రీనివాస రెడ్డి, పల్లికొండ సుధీర్, నామాల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మాసాబత్తుల సుమతీ ఆనందరావు, కుడుపూడి వెంకటేశ్వరరావు, పోతుమూడి విజయలక్ష్మి, కడలి లచ్చన్న, జక్కంపూడి వెంకటస్వామి, మద్దుల సతీష్, మానే గోవిందు, శ్రీనివాసరాజు, గుత్తుల శ్రీనివాసరావు, వైవి, కోనాల వెంకట్రావు, దళిత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 కోట్లతో చోడవరం మేజర్ పంచాయితీ అభివృద్ధి

## - చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



ఛందకవీధిలో కళ్యాణ మండపానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం : చోడవరం మేజర్ పంచాయితీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించి నట్లు స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు తెలియజేసారు. పట్టణంలోని ఛందకవీధిలో కళ్యాణమండపానికి సోమవారం ఎమ్మెల్యే శంఖుస్దాపన చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ చోడవరం మేజర్ పంచాయితీలోని ప్రతీ వార్డు అభివృద్ధికి గతంలో రూ.50 లక్షలు చొప్పున రూ.9 కోట్ల 50 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. మళ్లీ అదే విధంగా మేజర్ పంచాయితీలో క్షేత్ర స్దాయి అభివృద్ధికి మరొక విడత రూ.9 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ఛందక వీధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శిధిల స్దితికి చేరుకున్న అంగన్వాడీ భవనాన్ని తొలగించి, అక్కడ పురుషుల మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రానికి కొత్త భవనం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఇక్కడ గల ప్రాథమిక పాఠశాలకు ప్రహారీ నిర్మిస్తామన్నారు. గతంలో ఇక్కడ నిర్మించిన సులాబ్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకు వస్తున్నట్లు తెలియజేసారు. ఇదే మాదిరిగా ప్రజాప్రతినిదులు, అధికారుల సహకారంతో పంచాయితీలోని 20 వార్డులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రెండు మూడు వార్డులకు అన్ని మౌళిక వసతులతో కూడిన కళ్యాణ మండపాలను నిర్మించనున్నట్లు తెలియజేసారు. దీని వలన పేద, మధ్య తరగతి ప్రజలు చేసుకునే శుభ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ దొమ్మేశి అప్పలనర్సగిరి, ఈ.ఒ. చంద్రశేఖరు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఛైర్మను దేవరపల్లి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మెడికల్ షాపును ప్రారంభించిన యడ్ల.రాజా

అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో సోమవారం వరలక్ష్మి జనరిక్ మందుల షాప్ ని మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ యడ్ల బేతాళుడు(రాజా) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన ఎన్టీఆర్ వైద్య సేవలును పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని అమృత చిట్టిబాబు, యన్నా మురళికృష్ణ,మడదా చిట్టిబాబు, జ్యోతుల కాశి మరియు గాది గిరి పాల్గొన్నారు...

# నిధులకు హాజరుకాని ఉద్యోగులకు వేతనాల ఇవ్వవచ్చా ?

యానాం : వివిధ శాఖలలో ఎన్‌ఎంఆర్‌లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులు విధులకు హాజరుకాకుండా వేతనాలు పొందడంపై ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్న విషయం చర్చినీయాంశం అయ్యింది. యానాంలోని విద్యా, వైద్య, ప్రజా పనులు మొదలగు శాఖలలో తాత్కాలిక బేసిపై ఎన్ఎంఆర్ ఉద్యోగులుగా బాధ్యతలు స్వీకరించిన వందలాదిమంది ఉద్యోగులు విధులకు డుమ్మా కొట్టి ప్రైవేట్ వ్యాపారాలు చేసుకుంటు ప్రభుత్వ శాఖలలో వేతనాలను పొందుతున్నారని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానిక ప్రజాపనుల శాఖలో ప్రజాపనుల అభివృద్ధి పర్యవేక్షణ, మెంటైనెన్స్ , పారిశు ద్ధ్యం, మరమ్మత్తుల తదితర పనులు చేపట్టేందుకు ఎన్ఎంఆర్ ఉద్యోగులగా నియమించారు. సుమారు 200 మంది ఈ శాఖలో విధులు నిర్వహించవలసి ఉన్నప్పటికీ కొందరు రాజకీయ పలుకుబడి ఉపయోగించుకుంటూ విధులకు హాజరుకాకుండా నెలనెలా జీతాలు పొందుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు విధులకు హాజరు అయినప్పటికీ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. కొందరు ఎన్ఎంఆర్ ఉద్యోగస్తులను అధికారులు ఇళ్ళవద్ద పనిచేయించుకుంటున్నారు. బీచ్ మెంటైనెన్స్‌కు నియమించిన ఉద్యోగులు అ దరిదాపులో కనినించకపోండం చర్చనీయాంశమైంది అయితే బీచ్‌ను పరిశుభ్రం చేయవలసిన ఉద్యోగులు ఆ పని ఎప్పుడూ చేసినట్లు కనిపించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఎన్ఎంఆర్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఎందుకు విధులు నిర్వహించడంలేదని కొందరు ప్రశ్నించగా మేముచదివిన చదువులకు ఈ ఉద్యోగానికి సంబంధంలేదని అయితే మేము చదివే చదువుకి ఇంకా మంచి ఉద్యోగం వస్తే చేస్తామని, ఈ జాబ్ మాకు సరిపోదని ఉద్యోగం వేసినవారికే తెలియాలని ఉద్యోగుల వితండవాదం చేస్తున్నారని బహిరంగగా చెప్పుకొంటున్నారు. ఇదే పరిస్థితి పలు శాఖలలో స్పష్టంగా కనిపిస్తుంది. వివిధ స్కూల్‌లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ ఉద్యోగులు సీనియర్ ఉద్యోగులపై తిరుగుబాటు చేస్తు రాజకీయ పలుకుబడితో జులుం చూపిస్తున్నారు. విధులకు డుమ్మాకొట్టి ప్రైవేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారని దీనికీ హెచ్ఎంలు సహకారం ఉంటుందని వీరిపై చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు గ్రామ పెద్దలు ఫిర్యాదుచేస్తే విద్యాశాఖ అధికారి నేను చర్యలు చేపట్టలేనని వేరేఎవరికైనా ఫిర్యాదుచేసుకోవచ్చని చేతులు ఎత్తేస్తున్నారని ఆ గ్రామ పెద్దలు తెలిపారు. ఎన్ఎంఆర్ ఉద్యోగుల తీరుపై ఆ శాఖ ఉన్నతాధికారి స్థానిక పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకొలేదని యధావిధిగా ఎన్ఎంఆర్ ఉద్యోగుల డుమ్మా కొట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని ఈ విషయంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు లిఖిత పూర్వకంగా వీడియోక్లిపింగ్‌లు, ఫొటోలతో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగానికి కారణమైని ఎన్ఎంఆర్ ఉద్యోగులు, బాధ్యత వహించవలసిన అధికారులపైన చర్యలు చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీకి ఫిర్యాదుచేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్య పరిష్కరించేవరకు పోరాటం ఉధృతం

## - జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి

విశాఖపట్నం : విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత ఆరు రోజుల నుండి సుదీర్ఘంగా ఐక్యతతో సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె సందర్భంగా విశాఖపట్నం గాంధీవిగ్రహం వద్ద జరుగుతున్న కార్మికుల పోరాటాల్లో బాలకాశి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయమని అడుగుతున్నా దున్నపోతుమీద వర్షం కురిసినట్లుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పీస్‌రేటు, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. థర్డ్‌పార్టీ విధానం రద్దుచేసి నేరుగా సంస్థే జీతాలు చెల్లించాలని, ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు నష్ట పరిహారం రూ. 20లక్షలు చెల్లించాలన్నారు. ఇంత ఉధృతంగా సమ్మె జరుగుతున్నా నేటికీ ప్రభుత్వం చర్చలకు పిలిచి పరిష్కారం చేయలేదని విమర్శించారు. పైపెచ్చు అధికారులు బెదిరింపులకు దిగడం సరైనది కాదన్నారు. పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సహకరించాలని కోరారు. భవిష్యత్‌లో ఎదుర్కొబోయే విధానాలకు వ్యతిరేకంగా పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు పోరాడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు రాష్ట్రవ్యాపితంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులు తమ సంపూర్ణమద్దతు తెలియజేస్తూ సంఘీభావ ర్యాలీలు చేపడుతున్నాయన్నారు. మన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ సమ్మె ఐక్యంగా ముందుకు కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఆర్కేఎస్వీ కుమార్, జి.యస్.రాజేశ్వరరావు, చంద్రశేఖర్, పరుశురాం, సంతోష్, శివారెడ్డి, ఎన్ఎన్ మూర్తి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**గాంధీకి పాలాభిషేకంతో నిరసన** : ఉదయం విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయడానికి ప్రభుత్వం వెంటనే చొరచూపాలని జివిఎంసి వద్ద గాంధీవిగ్రహానికి పాలాభిషేకం చేసి తమ నిరసన తెలియజేసారు.

**ఆర్టీసి హైయిర్‌బస్ వర్కర్స్ మద్దతు :**

ఆర్టీసిలో పనిచేసే హైయిర్‌బస్ కాంట్రాక్టు కార్మికులపైన కూడా ప్రభుత్వం, యాజమాన్యాలు వేధింపులకు దిగడం, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు లేకపోవడం, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలపై నేడు గాంధీవిగ్రహం వద్ద ధర్నా చేసి అనంతరం విద్యుత్ కార్మికుల సమ్మెకు తమ సంఘీభావాన్ని తెలియజేసారు. ఇందులో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.రాజేంద్రప్రదేశ్, కార్యదర్శి కృష్ణకుమార్‌లు మాట్లాడారు.

**ఎల్ఐసి యూనియన్ మద్దతు, విద్యుత్ కార్మికుల పోరాటానికి 5వేలు విరాళం** : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి ఎల్.ఐ.సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎన్.రమణా చలం పాల్గొని తమ మద్దతు తెలియజేసారు. ప్రభుత్వం విధానాలను ఎండగట్టారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల పోరాటానికి ఎల్.ఐ.సి యూనియన్ సంపూర్ణమద్దతు తెలియజేస్తూ, పోరాట ఖర్చులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.

# ప్రణయం నుంచి పరిణయం వైపు..


ప్రేమ పరిపూర్ణమైనప్పుడు అది పెళ్లి అనే గమ్యం వైపు పయనిస్తుంది. ప్రణయం పరిణయంతోనే సాఫల్యమవుతుంది. ఈ సత్యాన్ని తెలుసుకున్నారేమో..మన కథానాయికలు కొందరు తమ ప్రేమబంధాన్ని పెళ్లిపీటలెక్కించేందుకు తాపత్రయపడుతున్నారు. మనసు మెచ్చిన చెలికాడితో ఏడడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరిలో కొందరు తమ ప్రేమ వ్యవహారం గురించి బాహాటంగా స్పందిస్తుంటే మరికొందరేమో గోప్యత పాటిస్తూ వివాహానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇటీవలకాలంలో కొందరు నాయికల పెళ్లి వార్తలు ఇటు ప్రేక్షకులతో పాటు అటు పరిశ్రమ వర్గాల్లో కూడా హాట్‌టాపిక్‌గా మారాయి..

### రణవీర్‌సింగ్ -దీపికాపదుకునే




ప్రస్తుతం బాలీవుడ్‌లో వీరిద్దరిని సీనియర్ ప్రేమజంటగా అభివర్ణించవొచ్చు. రామ్‌లీలా (2013) చిత్రంలో తొలిసారిగా ఈ జంట వెండితెరపై మెరిసింది. అప్పుడు చిగురించిన ప్రేమ నిరాటంకంగా కొనసాగుతున్నది. వ్యక్తిగత జీవితంలో అనేక సందర్భాల్లో ఈ ప్రేమజంట మీడియా కెమెరాలకు చిక్కారు. కొంతకాలం క్రితం ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయనే వార్తలొచ్చాయి. అయితే వారి సన్నిహితులు వాటిని ఖండించారు. రణవీర్‌సింగ్‌తో తన సాన్నిహిత్యం గురించి ఎప్పుడూ పెదవి విప్పని దీపికాపదుకునే ఇటీవల ఓ మాస పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ప్రేమ గురించి వెల్లడించింది. రణవీర్ పక్కనుంటే ప్రపంచాన్నే మరచిపోతానని, అతనొక అద్భుతమంటూ కొనియాడింది. దీంతో వీరి అనుబంధం తాలూకు సుదీర్ఘ సస్పెన్స్‌కు తెరదించినట్లైంది. ఇదిలావుండగా జనవరిలో మాల్దీవులలో దీపికాపదుకునే తన జన్మదినోత్సవాన్ని జరుపుకుంది. ఈ వేడుకకు రణవీర్ కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారని ముంబై మీడియాలో వార్తలొచ్చాయి. అక్కడే ఇరు కుటుంబాల మధ్య పెళ్లి ప్రస్తావవ వచ్చిందని, ఈ ఏడాదిలో పెళికి ఈ జంట గ్రీన్‌సిగ్నలిచ్చిందని చెబుతున్నారు.

### నయనతార-విఘ్నేష్ శివన్



ప్రస్తుతం నయనతార తమిళ దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో వుంది. నయనతార నటించిన నానుమ్ రౌడీ థాన్ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించాడు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ప్రస్తుతం ఈ జంట చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారు. విఘ్నేష్‌శివన్‌తో తీసుకున్న చాలా ఫొటోల్ని నయనతార తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఇటీవల ప్రేమికుల రోజును ఈ జంట విదేశాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీసుకున్న ఓ దృశ్యాన్ని విఘ్నేష్‌శివన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో అందరిని ఆకర్షిస్తున్నాయి. అయితే నయనతార తన లవ్‌ఎఫైర్ గురించి బయట ఎప్పుడూ మాట్లాడలేదు. ఈ జంట వచ్చే ఏడాది పెళ్లిపీటలెక్కబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.

### ఇలియానా-ఆండ్రూనిబోన్



మీడియాలో పుకార్లకు ఆస్కారం లేకుండా తన ప్రేమ వ్యవహారం గురించి ఇటీవలే అన్యాపదేశంగా స్పష్టతనిచ్చింది గోవా భామ ఇలియానా. ఆస్ట్రేలియన్ ఫొటోగ్రాఫర్ ఆండ్రూ నిబోన్‌తో ఈ అమ్మడు గత మూడేళ్లుగా ప్రేమలో వుంది. ముంబై రెస్టారెంట్లలో ఖాళీ సమయాన్ని ఆస్వాదిస్తూ ఈ జంట ఎన్నో సందర్భాల్లో మీడియా కంటబడ్డారు. ఆండ్రూ నిబోన్‌తో తాను కలిసి ఉన్న ఫొటోల్ని ఇలియానా సోషల్‌మీడియాలో తరచుగా పోస్ట్ చేస్తూ ఉంటుంది. అయితే తన ప్రేమ వ్యవహారం గురించి ఇలియానా ఎప్పుడూ బాహాటంగా స్పందించలేదు. సోషల్‌మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఫొటోల ద్వారా వీరిద్దరి ఎఫైర్ అందరికి తెలిసిపోయింది. గత ఏడాది డిసెంబర్‌లో తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఇలియానా పోస్ట్ చేసిన ఫొటో ఒకటి ఆమె పెళ్లి గురించి అనుమానాల్ని రేకెత్తించింది. ఏ ఫ్యామిలీ ఫొటో బై హబ్బి (భర్త తీసిన ఫొటో ఇది) అనే క్యాప్షన్‌తో పెట్టిన క్రిస్‌మస్ ట్రీ ఫొటో చూసిఅభిమానులు ఆశ్చర్యపోయారు. ఇలియానా రహస్యంగా పెళ్లి చేసుకుంది కాబట్టే ఆ విధంగా క్యాప్షన్ పెట్టిందని చర్చించుకున్నారు. అయితే తన పెళ్లి గురించి ఇలియానా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి అడగ్గా..క్రిస్‌మస్ రోజు ఇన్‌స్టాగ్రామ్‌లో నేను పెట్టిన ఫొటో క్యాప్షన్‌ను మీరు ఎలా అయినా అన్వయించుకోవచ్చు అంటూ సమాధానాన్ని దాటవేసింది. దీంతో ఆమె పెళ్లి గురించిన సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది.

### శృతిహాసన్-మైఖేల్ కోర్సెల్




కమల్‌హాసన్ ముద్దుల తనయ శృతిహాసన్ ప్రేమ వ్యవహారం గతకొంతకాలంగా దక్షిణాది చిత్రసీమలో హాట్‌టాపిక్‌గా మారింది. లండన్‌కు చెందిన పాపులర్ థియేటర్ ఆర్టిస్టు మైఖేల్ కోర్సెల్‌తో ఈ భామ ప్రేమాయణాన్ని సాగిస్తున్నది. ముంబయి విమానాశ్రమంలో తొలిసారిగా ఈ జంట మీడియా వారికి కనబడ్డారు. ఆ తర్వాత అనేక సందర్భాల్లో వీరిద్దరూ కలిసి కనిపించారు. ఇటీవల చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకకు ప్రియుడు మైఖేల్ కోర్సెల్‌ను వెంటతీసుకొచ్చింది శృతిహాసన్. తమిళ సంప్రదాయ దుస్తుల్లో మైఖేల్ కోర్సల్ అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు. ఈ వేడుకకు కమల్‌హాసన్ కూడా హాజరయ్యారు. ఈ ముగ్గురూ కలిసి మాట్లాడుకుంటున్న ఫొటోలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశాయి. తన ప్రేమ వ్యవహారం, పెళ్లి గురించి శృతిహాసన్ తన తండ్రితో చర్చించిందని..ఆయన అంగీకారంతోనే వివాహ వేడుకకు మైఖేల్‌ను తీసుకొచ్చిందని చెన్నై సినీ వర్గాల్లో గుసగుసలు వినిపించాయి. ఈ ప్రేమజంట పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు సుముఖంగా ఉన్నారని, ఈ ఏడాదిలోనే వివాహ ముహూర్తం నిశ్చయిస్తారని అంటున్నారు.

### అమీజాక్సన్-జార్జి

శ్వేతసుందరి అమీజాక్సన్ ప్రేమాయణం, పెళ్లికి సంబంధించిన వార్తలు బాలీవుడ్ సర్కిల్స్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఇంగ్లాండ్‌కు చెందిన ప్రముఖ స్థిరాస్థి వ్యాపారి జార్జితో ఈ సుందరి గత కొంతకాలంగా లవ్ ఎఫైర్‌ను కొనసాగిస్తున్నది. ఈ విషయాన్ని ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్లడించింది సుందరి. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ప్రియుడితో కలిసి ఉన్న కొన్ని ఫొటోల్ని కూడా పోస్ట్ చేసింది. అమీజాక్సన్ గత కొన్నేళ్లుగా జార్జితో ప్రేమలో ఉంది.



వారిద్దరు గత ఏడాదే పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వరుస సినిమాలతో బిజీగా వుండటం వల్ల పెళ్లి ప్రయత్నాలు వాయిదా పడ్డాయి అని ఆమె సన్నిహితులు వెల్లడించారు. ఈ సంవత్సరాంతంలో ఈ ప్రేమజంట పెళ్లిపీటలెక్కడం ఖాయమని చెబుతున్నారు.

### సోనమ్‌కపూర్-ఆనంద్ అహూజా



బాలీవుడ్‌లో చక్కటి ప్రతిభ కలిగిన నాయికల్లో సోనమ్‌కపూర్ ఒకరు. వినూత్న కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త ఆనంద్ ఆహూజాతో ఆమె కొంతకాలంగా ప్రేమలో ఉంది. విదేశాల్లోని బీచ్‌లో ఈ జంట షికార్లు చేస్తున్న వీడియాలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. ఇటీవలే ఈ జంట నిశ్చితార్థం జరుపుకున్నారనే వార్తలొచ్చాయి. వీటిపై సోనమ్‌కపూర్ స్పందిస్తూ నా చేతికి ఉన్న ఉంగరాన్ని చూసి మీరు నిశ్చితార్థం గురించిన ప్రశ్న అడుగుతున్నారు. ఈ విషయం గురించి మాట్లాడటం నాకు ఇష్టం లేదు. వివాహం గురించి మాత్రం అందరికి తెలియజేస్తాను అని చెప్పింది. జూన్‌లో ఆమె పెళ్లికి సిద్ధమవుతున్నదని సమాచారం.

# చిత్రభాను

## ఏ మంత్రం వేశావే..!



అర్జున్‌రెడ్డి చిత్రంతో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ఏ మంత్రం వేసావే. గోలీసోడా ఫిలిమ్స్ పతాకంపై శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. శివానీ సింగ్ కథానాయికగా పరిచయవుతున్నారు. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మల్కాపురం శివకుమార్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ గేమ్ నేపథ్యంలో సాగే విభిన్నమైన ప్రేమకథా చిత్రమిది. విజయ్ దేవరకొండ పాత్ర చిత్రణ భిన్నంగా వుంటుంది. నేటి యువతరానికి ప్రతినిధిగా ఆయన పాత్రచిత్రణ సాగుతుంది. ప్రేమికుల మనోభావాలకు దర్పణంలా వుంటూ ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా అందరిని మెప్పిస్తుంది. పెళ్లిచూపులు, అర్జున్‌రెడ్డి చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా విజయ్ దేవరకొండ కెరీర్‌లో మర్చిపోలేని సినిమాగా నిలిచిపోతుందనే నమ్మకముంది. విదేశాల్లో చిత్రీకరించిన సన్నివేశాలు చిత్రానికి హైలైట్‌గా నిలుస్తాయి. యువతరంతో పాటు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని మార్చి 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. శివన్నారాయణ, రాజబాబు, నీలాక్షిసింగ్, ఆశిష్‌రాజ్, ప్రభావతి, దీపక్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అబ్బత్ సమత్, ఛాయాగ్రహణం: శివారెడ్డి.

## పాటలతో మొదలైంది




నాగార్జున, నానిల కలయికలో ఓ మల్టీస్టార్ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. వైజయంతీ మూవీస్ పతాకంపైసి.ఆశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ చిత్రం శనివారం హైదరాబాద్‌లో పాటల రికార్డింగ్‌తో మొదలైంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ నాగార్జున, నానిల సరికొత్త కలయికలో ఓ ఆసక్తికరమైన కథతో చాలా భారీగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. మా సంస్థలో వచ్చిన మల్టీస్టారర్ చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకముంది. మణిశర్మ సంగీత సారథ్యంలో పాటల రికార్డింగ్ ప్రారంభించాం. మార్చి నుంచి రెగ్యులర్ షుటింగ్మొ దలుపెడతాం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం అన్నారు. ఈ చిత్రానికి స్క్రిప్ట్ అడ్వైజర్: సత్యానంద్, ఛాయాగ్రహణం: శ్యామ్‌దత్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మాటలు: వెంకట్ డి.పట్టి, శ్రీరాం ఆర్. ఇరగం, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: టి.శ్రీరామ్ ఆదిత్య.

## బోనీ చిన్నపిల్లాడిలా ఏడుస్తున్నాడు: సిద్ధిఖీ

ప్రముఖ నటి శ్రీదేవి మరణించి ఒక రోజు గడిచిపోయింది. ఇండియన్ సినీ అభిమానులంతా విషాదంలో ఉన్నారు. ఆమె భౌతిక కాయం ఇండియా ఎప్పుడు వస్తుందా? కనీసం కడసారి చూపు అయినా దక్కుతుందా? అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు అభిమాలు. ముంబైలో శ్రీదేవి నివాస ప్రాంగణం అభిమానుల తాకిడితో కిక్కిరిసి పోతోంది. మరో వైపు శ్రీదేవి భౌతిక కాయాన్ని ఇండియా తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు కుటుంబ సభ్యులు. కాగా... శ్రీదేవితో పాటు 'మామ్' చిత్రంలో నటించిన పాకిస్థానీ నటుడు అద్నన్ సిద్ధిఖీ అక్కడి పరిస్థితి వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం నేను దుబాయ్ లో ఉన్నాను. నిన్న రాత్రి బోనీ సాబ్‌ను కలిశాను. ఆయన చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నారు. ఆయన్ను ఓదార్చడం ఎవరి వల్లా కావడం లేదు' అని అద్నన్ చెప్పుకొచ్చారు. పాకిస్థాన్లో కూడా కేవలం ఇండియాలోనే కాదు ఆమె అభిమానులు పాకిస్థాన్, అమెరికా, యూకె ఇంకా చాలా దేశాల్లో ఉన్నారు. అభిమానులంతా శ్రీదేవి మరణంతో విషాదంలో మునిగిపోయారు' అని అద్నన్ సిద్ధిఖీ తెలిపారు.



అపుడు శ్రీదేవి ఆమెను అమ్మలా ఓదార్చింది మామ్' చిత్రంలో శ్రీదేవి కూతురు పాత్రలో పాకిస్థానీ నటి సజల్ నటించిన సంగతి తెలిసిందే. శ్రీదేవి మరణవార్త విని సజల్ షాకైందని అద్నన్ తెలిపారు. మామ్ షుటింగ్ సమయంలోనే సజల్ తల్లి చనిపోయింది. అపుడు శ్రీదేవి ఆమెను అమ్మలా ఓదార్చారు. నువ్వు కూడా నా కూతురు లాంటిదానివి అని ధైర్యం చెప్పారు.... అని అద్నన్ గుర్తు చేసుకున్నారు. నాలుగు రోజుల క్రితం మోహిత్ మార్వా వెడ్డింగ్‌కు నేను కూడా హాజరయ్యాను. అపుడు శ్రీదేవి ఎంతో అందంగా, సంతోషంగా కనిపించారు. ఇంతలోనే ఇలాంటి విషాదం ముంచకొస్తుందని అస్సలు ఊహించలేదు అని.... అద్నన్ తెలిపారు. మమ్మల్ని రానివ్వడం లేదు నేను, సజల్ ఇండియా వచ్చి శ్రీదేవి అంత్య క్రియల్లో పాల్గొనాలని అనుకున్నాం. కానీ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉన్న పరిస్థితులు మమ్మల్ని అక్కడికి రానివ్వడం లేదు, ఇది తమను మరింత బాధకు గురి చేస్తోంది అని.... అద్నన్ తెలిపారు.



# భాగస్వామ్య సదస్సులో నిర్వహించిన సదస్సు దృశ్యాలు, ముఖ్య అతిధులు, హాజరైన ప్రతినిధులు




























# సకల భాషలకు మాతృక సంస్కృతం

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



ఆంధ్రా యూనివర్శిటీః సకల భాషలకు మాతృకగా సంస్కృతం నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ సంస్కృత విభాగలో సంకల్ప సేవా సమితి నిర్వహించిన సంస్కృతాంధ్ర సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శాస్త్రీయమైన భాషగా సంస్కృతం గుర్తించబడిందన్నారు. ఆంగ్ల వ్యామోహంలో పడకుండా సంస్కృత భాషాభివృద్ధికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ భారతీయ భాషలకు మూలంగా సంస్కృతం నిలుస్తుందన్నారు. రచనలు మనిషిలో మార్పుకు, స్పందనకు కారణమవుతున్నాయన్నారు. డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ సాహిత్య సేవ చేసే కార్యక్రమాలకు సంకల్ప సేవా సమితి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, సంకల్ప సేవా సమితి అద్యక్షులు నూకల సీతారామాంజనేయులు, సహజ కవి అయ్యగారి సూర్యనారాయణ మూర్తి, ఆచార్య మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి తదితరులు ప్రసంగించారు.



# అశ్విన్‌కు కొత్త బాధ్యతలు

న్యూఢిల్లీ: రాబోవు ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) సీజన్‌లో కింగ్స్ పంజాబ్ కెప్టెన్‌గా రవిచంద్రన్ అశ్విన్‌ను ఎంపిక చేశారు. ఈ మేరకు అశ్విన్‌కు కెప్టెన్‌గా కీలక బాధ్యతలు అప్పచెబుతున్న విషయాన్ని కింగ్స్ పంజాబ్ యాజమాన్యం సోమవారం ప్రకటించింది. గతంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడిన అశ్విన్‌ను..ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో కింగ్స్ దక్కించుకుంది. అశ్విన్‌కు రూ. 7.60 కోట్లు చెల్లించి కొనుగోలు చేసిన కింగ్స్.. అతనిపై నమ్మకం ఉంచుతూ సారథ్య బాధ్యతల్ని కూడా అప్పచెప్పింది. అంతకుముందు కింగ్స్ పంజాబ్ కెప్టెన్‌గా గ్లెన్ మ్యాక్స్‌వెల్ వ్యవహరించిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి జరిగిన వేలంలో మ్యాక్స్‌వెల్‌ను ఢిల్లీ డేర్‌డెవిల్స్ కొనుగోలు చేసింది. దాంతో జట్టుకు ఎవర్ని కెప్టెన్‌గా ఎంపిక చేయాలనే దానిపై పలు తర్జన భర్జనల తర్వాత అశ్విన్‌కు ఆ బాధ్యతలు అప్పచెబుతూ కింగ్స్ పంజాబ్ ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ ఐపీఎల్లో ఏ జట్టుకు కెప్టెన్‌గా చేయని అశ్విన్.. తొలిసారి సరికొత్త బాధ్యతలను స్వీకరించబోతున్నాడు. దీనిపై అశ్విన్ మాట్లాడుతూ.. తనను కెప్టెన్‌గా ఎంపిక చేసి కొత్త బాధ్యతల్ని అప్పచెప్పడం ఒక గౌరవంగా భావిస్తున్నానని తెలిపాడు. ఇదొక ఛాలెంజ్ తీసుకుని జట్టును ముందుకు తీసుకెళతానని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# రైతులు సంఘటితంగా పోరాడాలి

- రైతులలో ఐక్యతే ముఖ్యం
- రైతుల సమన్వయ సమితి ప్రాంతీయ సదస్సులో టీ-సీఎం కేసీఆర్




కరీంనగర్: దేశంలో రైతుల దుస్థితికి కారణం గత ప్రభుత్వాల విధానాలేనని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన రైతుల సమన్వయ సమితి ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్యం వచ్చినప్పటి నుంచి దేశాన్ని రెండు పార్టీలే పాలించాయని, తెలివితక్కువ కాంగ్రెస్, భాజపా వల్లే రైతుల పరిస్థితి ఇప్పటికీ మెరుగుపడలేదని అన్నారు. మార్చి 5 నుంచి జరగనున్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై తెరాస ఎంపీలు గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కనీసం రూ.లక్ష కోట్లు కూడా కేటాయించలేకపోవడం దారుణమన్నారు. దేశంలో, రాష్ట్రంలో గతంలో పాలించిన పార్టీలు ఇప్పుడు రోడ్లెక్కి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

పాలకులు ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని.. పాలనలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

రైతులకు ఎలాంటి సంఘటిత శక్తి లేదనే ప్రభుత్వాలు ఇలా వ్యవహరిస్తున్నాయి. రైతులంతా ఇకనైనా ఐకమత్యం సాధించి కల్తీ విత్తనాలు రాకుండా చర్యలు తీసుకోవాలి. పంటకు కనీస మద్దతు ధర రాబట్టే ప్రక్రియ ఈ యాసంగి నుంచే మొదలు కావాలి. అవసరమైతే రాష్ట్ర రైతు సమన్వయ సమితికి రూ.10వేల కోట్లు కేటాయిస్తాం. మద్దతు ధరను రైతు పండించే ప్రతి గింజకూ రాబట్టాలి. రెండో యాసంగి పంటలో 19లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. 4లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములను 23లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాం. ఆహారశుద్ధి పరిశ్రమలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం వల్లనే ఇదంతా సాధ్యమవుతోంది అని కేసీఆర్ అన్నారు.

# రష్యన్ 'వర్సిటీతో గీతం అవగాహనా ఒప్పందం

## నౌకా నిర్మాణ కోర్సులలో విద్యార్థులకు ప్రవేశం

సాగర్‌నగర్‌ః నౌకా నిర్మాణం, జలాంతర్గాముల డిజైనింగ్‌లో ప్రపంచ ప్రసిద్ధ గాంచిన రష్యాలోని 118 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల సెయింట్ పీట్స్ బర్గ్ స్టేట్ మారీటైమ్ టెక్నికల్ యూనివర్సిటీతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సెయింట్ పీట్స్ బర్గ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం వైస్ రెక్టార్ ప్రొఫెసర్ క్రిల్ వి రోడెస్ట్ వెన్‌స్కీ సోమవారం గీతం విశ్వవిద్యాలయంలోని శాస్త్ర, సాంకేతిక విభాగాలను సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం ప్రో వైస్‌ఛాన్స్‌లర్ ప్రోఫెసర్ కె.శివరామకృష్ణ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం అంతర్జాతీయ విద్యార్థి విభాగం డైరక్టర్ కె.పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు. సిఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు రష్యాలోని సెయింట్ పీట్స్ బర్గ్ విశ్వవిద్యాలయంలో నౌకా నిర్మాణం, నౌకల మరమ్మతులు, ఆటోమేషన్ అంశాలపై శిక్షణ పొందే అవకాశం కలుగుతుంది.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com